ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 357, పేజీలు : 10+4 వెల : 6.50


జోడోయాత్రలో రాహుల్ డూప్: అసోం సిఎం

విజయ్ పొలిటికల్ ఎంట్రీ: త్వరలో కొత్త పార్టీ

5లో

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం


శుక్రవారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## సంక్షేమ లబ్దిదారులకు రూ.1.82లక్షల కోట్లు

### అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

### సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్ విగ్రహం

### రూ.25లక్షలు వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు

### గణతంత్ర వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయం,సాధికారత, పారదర్శకత,అవినీతిలేని పాలన అందించే దిశలో జాతీయ స్థాయిలో ఏపీ ప్రభుత్వం గుర్తింపును పొందిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉద్ఘాటించారు. మన సర్వ స్వతంత్రదేశంలో ఏపీ అత్యంత అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రజలందరికి గణ తంత్ర డినోత్సవ శుభాకాంక్షలు,భిన్నత్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకత న్నారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాల న్నారు. ఐకమత్యం రాష్ట్రం అభివృద్ధికోసం అంతా పనిచేయాలన్నారు. ఎదురైన అడ్డంకుల్ని అధిగమిస్తూ మన లక్ష్యాల్ని చేరుకోవాలన్నారు.గత కొన్నేళ్ళుగా రాష్ట్రం ఒడిదుడుకులను ఎదుర్కొంది. ఆ సమయంలో ధైర్యంగా నిలిచిన అందరికి అభినందనలన్నారు.అన్ని పరిస్థితులను అధిగమించి ఏపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.కులమత ప్రాంతాలకు అతీతంగా రాజకీయ వివక్షతకు తావులేకుండా తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుందన్నారు.రాష్ట్రంలో కేవలం 46 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 75వ గణతంత్ర ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వహించింది.ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది.తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్,ఇతర ఉన్నతాధికారులు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా తాతా, ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు,ఇతర ప్రముఖులతో కలిసి ఘన స్వాగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు.ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు.జాతీయ గీతాలాపన చేసారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది.పత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరెడ్‌ను పరిశీలించారు. ఇండియన్ ఆర్మీ,.ఎన్‌సీసీ, తమిళనాడు స్పెషల్‌పోర్సు, గిరిజన,ఇండియన్ రెడ్‌క్రాస్ నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.సీఎం జగన్, ఆయన సతీమణ గ్యాలరీలో ఉండి ఈ కార్యక్రమాలను తిలికించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయన్నారు.పేద,మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను ≫2


శుక్రవారం ఢిల్లీలో జరిగిన 75వ గణతంత్రవేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ప్రధాని మోడీ

## కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

**న్యూఢిల్లీ,జనవరి 26:** భారత రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం దేశమంతా ఘనంగా జరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర ఉత్సవం అంబరాన్నంటింది. కర్తవ్యపథ్‌లో దేశ ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ ఉదయం జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని మోడీ సందర్శించడంతో ఈ వేడుకలు ప్రారంభ మయ్యాయి. ఆ తరువాత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి మళ్లీ ఈ బగ్గీని వినియోగించారు.ఈ తర్వాత శకటాల ప్రదర్శన ప్రారంభమైంది.పరేడ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసారి జాతీయ మహిళాశక్తితోపాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబేచేలా వేడుకలు నిర్వహించారు.'అవాహన్'తో పరేడ్‌ను మొదలు పెట్టారు.ఇందులో 100 మంది మహిళలు భారతీయ సం గీతాన్ని వినిపించారు.అందులో సంప్రదాయ బ్యాండ్‌కుబదులు శంఖ, నాదస్వరం,నగారాతో ప్రదర్శన ఇచ్చారు.



## అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి

### స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** అనర్హత పిటిషన్లపై సమాధానం ఇవ్వడానికి వైకాంగ్రెస్ బహిష్కృత ఎంఎల్ఏలు అడిగిన 30 రోజులు గడువు ఇచ్చేందుకు ఏపీ శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం నిరాకరించారు.ఈ నెల 29న వారు కచ్చితంగా విచారణకు రావాలని ఆదేశించారు.ఆ మేరకు ఆయన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలకు నోటీసులు జారీ చేసారు. ఇప్పటికే ఈ ఎంఎల్ఏలు తమకు న్యాయసూత్రాలను అనుసరించి నెల నుంచి రెండునెలల గడువు ఇవ్వాలని లేఖ రూపంగా కోరారు. తమకు పంపిన ≫2

## ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

### వైఎస్ఆర్‌కు జగన్‌కు ఎంతో తేడా

### ఎన్ని రాజధానులున్నాయో తెలియని దుస్థితి

### గణతంత్రవేడుకల ప్రసంగంలో షర్మిల


శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వైఎస్ షర్మిల

**విజయవాడ,జనవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:**అన్ని వర్గాల వారి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆయన భారీ విగ్రహాలు పెడితే పేదల ఆకలి తీరదని చెప్పారు.విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతకాన్ని ఆమె ఆవిష్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతలు చేస్తున్న విమర్శల పై స్పందించారు.కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రంలో దళితులపై దాడులు వంద శాతం పెరిగి పోయాయి. దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసినవారిని పక్కన పెట్టుకుంటున్నారు.అంబేద్కర్ గురించి గొప్పగా చెప్పడం కాదు..ఆయన ఆశయాలను అమలు చేయాలి. కొందరు నియంతల్లా మారి రాజ్యంగాన్ని కాలరాస్తున్నారు.ఎస్సీ,ఎస్టీ నిధులు దారి మళ్లించి సొంత అవసరాలకు వాడారు.దళితులపై కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ధి చెప్పాలి.ప్రాంతీయ పార్టీలు బడుగు, బలహీ నవర్గాలను సమానంగా చూడటం లేదు.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీకి ≫2

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### అంబేద్కర్ స్ఫూర్తితో మరింతముందుకు

### సిఎంవో వద్ద జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో సిఎం జగన్



**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందని ఆం ధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిస్తున్నట్లు వివరించారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆయన 206అడుగుల విగ్రహన్ని విజయవాడలో ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఆయన రాష్ట్ర ప్రజలకు భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ఎక్స్'(ట్విటరు) వేదికగాను,ప్రత్యేక సమాచార పత్రంలోను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవారికి సొంత ఇంటిని కల్పిస్తున్నామన్నారు.మహిళా సాధికారత,ప్రతి ఒక్కరికి విద్య,ఉద్యోగ,ఉపాధిని కల్పించేందుకు పథకాలను అమలు చేస్తున్నామన్నారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ప్రాణ వాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాష్ట్ర విభజన గాయాలు మానాలన్నా,అలాంటి గాయాలు మరల తగలకూడదన్నా, రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సమన్యాయం జరగాలన్నారు. అందుకే వికేంద్రకరణే సరైనదని నిర్ణయించామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు.అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా న్నరు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజలవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. అవినీతి లేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. మూడున్నరేళ్లకు ≫2

## వచ్చే 17న జిఎస్ఎల్వి-ఎఫ్14 ప్రయోగం


శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

### ఈ యేడాది మొత్తం షార్‌లో గగన్‌యాన్ పరిశోధనలు

### రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి ఎస్ఎస్ఎల్వి ప్రయోగం

### శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదికకు ముమ్మర ప్రయత్నాలు

### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఫిబ్రవరి 17న జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్‌ను ప్రయోగిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సిఐఎస్ఎఫ్ దళాలచే గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీహరికోటలో జరుగుతున్న వివిధ అంతరిక్ష కార్యక్రమాల గురించి వివరించారు. ఆ తర్వాత మీడియాతోను మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం ఉంటుందన్నారు. ఈ ఏడాది కనీసం 10 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గతంలో ప్రకటించినట్లుగా 2024లో గగన్‌యాన్ నామ సంవత్సరంగా వివిధ పరీక్షలు, పరిశోధనలు విరివిగా చేస్తున్నామన్నారు. ప్రైవేటుస్టార్టప్‌లను ఎక్కువగా ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా షార్ నుంచి అగ్నికుల్ ప్రయోగం త్వరంలోనే ఉంటుందన్నారు. స్కై రూట్ సంస్థ ఇప్పటికే తొలి ప్రైవేటు ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరిపి ఉందని, ఆ సంస్థ మరో రాకెట్‌ను కూడా ఇక్కడి ≫2

## వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

### పొత్తుల్లో ఒక మాట అటుఇటైనా ముందుకు వెళ్తాం

### రాజోలు, రాజానగరం అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు

### దళితులపై దాష్టీకాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన సిఎం జగన్

### రిపబ్లిక్ డే వేడుకల్లో పవన్



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న రోజుల్లో ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సరే., సార్వత్రిక ఎన్నికల తర్వాత జగన్ నడిపించే ఈ ప్రభుత్వం కనబడకూడదని, జగన్ విధానాలు, ధోరణి ప్రజల్ని ఇబ్బందిపెడుతున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, శాంతిభద్రతలకు విఘాతం కల్గించారన్నారు. కనీసం విమర్శను కూడా స్వీకరించలేని వ్యక్తి అని అన్నారు. రిపబ్లిక్ వేడుక పురస్కరించుకుని రాజోలు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేనపార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ వేడకల్లో పవన్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలనుద్దేశించి పవన్ ఆసక్తికర ప్రసంగం చేశారు.. ప్రజాస్వామ్యంలో అభిప్రాయం చెప్పే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వంలో మాట్లాడకూడదు అంటారన్నారు. తిట్లు భరించటం, విమర్శలను స్వీకరించగలగటం నాయకుడి లక్షణం అన్నారు.ఇది రాజరికం కాదని ప్రజాస్వామ్యమన్నారు. జగన్ స్వామం అసలే కాదన్నారు. దాష్టీకం మితిమీరితే ప్రజలు ఎదురుతిరుగుతారని వినాలి, భరించాలి అని అన్నారు. పద్ధతులను మార్చుకోమని ప్రజలు చెబితే విని మార్చుకోవాలన్నారు.

**దళితుడిని చంపి డోర్‌డెలివరీ చేసిన వారిని ఊరేగిస్తారు:** ఒక్క ప్రెస్‌మీట్ పెట్టలేని వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అని అన్నారు. సగటు మహిళ ఒకరు సిఎంను కలవటానికి వస్తే.. నిరసనకారులతో కలిపి అరెరస్టు చేసి హత్యాయత్నం కేసు పెటేశారన్నారు. ఈ ప్రభుత్వంలో జరిగే దాష్టీకాలు ఎలా ఉంటాయంటే.ఒకవైపు అంబేద్కర్ విగ్రహం పెడతారని, మరోవైపు దళిత వ్యక్తి చంపి ఇంటికి ప్యాక్ చేసిన వ్యక్తిని ఊరేగిస్తారన్నారు. చేతలకి మాటలకు పొంతనే ఉండదన్నారు.ఈ ప్రభుత్వంలో దళితులకు సంబంధించిన 23 పథకాలను తీసేశారని అన్నారు. అంబేద్కర్ విగ్రమం పెట్టి దళితుల పథకాలు తీసేయటం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు.. డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో మాస్కులు లేవని చెప్పినందుకు పిచ్చోడిని చేసి చంపేశారన్నారు. దేశంలోనే దళితులపై అత్యధిక దాడులు జరిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మద్యపాన నిషేధాన్ని విధిస్తామని అధికారంలోకి వచ్చిన వ్యక్తి మద్యం వ్యాపారి అయిపోయారన్నారు.

**ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి.. అర్థం చేసుకోవాలి:** నిన్న మండపేట నియోజకవర్గం నుంచి కొంతమంది నాయకులు వచ్చి తనను కలిశారని, పొత్తు ధర్మ పాటించకుండా చంద్రబాబు మండపేట అసెంబ్లీసీటును ప్రకటించేశారని బాధపడ్డారన్నార. వారి మాటలతో నేనుఏకీభవించి, ఇలా జరిగి ఉండకూడదని క్షమాపణలు చెప్పానన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, మూడు సార్లుసిఎంగా చేసిననాయకుడు చంద్రబాబు అని అన్నారు. ≫2

## బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

### 28న ముఖ్యమంత్రిగా ప్రమాణం

### బిజెపికి ఇద్దరు డిప్యూటీ సిఎంలు



**పాట్నా, జనవరి 26:** బీహార్‌లో రాజకీయాలు మళ్లీ మారాయి. హటాత్తుగా బిజెపినుంచి వైదొలిగిన బీహార్ సీఎం నితీష్‌కుమార్‌మళ్లీ బిజెపితో చేతులు కలిపి ఏడోసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణంచేయనున్నారు. ఈసారి ఇద్దరు డిప్యూటి సిఎంలకు ఛాన్స్ ఇస్తున్నారు. జెడియు రాజకీయాల పరంగాచూస్తే చిరత్ర విచిత్రంగా మారుతున్నాయి. బిజెపి తనను అవమానిస్తోందంటూ, ముఖ్యమంత్రిగా కేవలం బొమ్మగానే ఉన్నట్లు భావించిన నితీష్ హటాత్తుగా ఆర్జెడితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఈసారి కూడా అలాగే ఎలాంటి ఓటింగ్ ఉండదు, ఎలాంటిఎన్నికలు ఉండవు నేరుగా ప్రమాణ స్వీకారంచేయడం మాత్రమేమిగిలి ఉంది. ఈపరిణామాలు ఇండియా కూటమికి భారీ షాక్‌నిచ్చాయి. అసలు కూటమి ఏర్పాటుకు మూల కారకుడు కూడా నితీష్‌కుమార్, ఆయనే స్వయంగా అందరు నాయకులతో కలిసి పర్యటనలుచేసి మంతనాలు జరిపారు. చివరకు ఇండియా కూటమి ఏర్పాటయి సీట్ల పంపకాలవద్దనే ఎవరికివారుగా వ్యవహరించారు. ఈలోపే హటాత్తుగా నితీష్‌కుమార్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవైపు బెంగాల్ దీదీ మమతా బెనర్జీ ఒంటరిగానే వెళతామని చెప్పింది. అలాగే పంజాబ్‌లో ఆప్‌కూడా అదే తీరును ప్రకటించింది. కానీ బీహార్‌లో నితీష్‌కుమార్ మాత్రం ఒక్కసారిగా రాజకీయాలనే తిప్పేసారు. ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ జెడియు సీఎంగా ప్రమాణం చేయించనున్నారు. అలాగే బిజెపికి ఈసారి ఇద్దరు డిపూనయటి ముఖ్యమంత్రులను కేటాయించారు. అసెంబ్లీ రద్దుకాకుండా, వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగుతున్నప్పటికీ హటాత్తుగా ఈపరిణామాలు ఎవ్వరికీ అంతుబట్టకుండా జరిగిపోయాయి.ఎంపి ఎమ్మెల్యేలు ఉభయులు సమావేశం అయి డీల్‌ను ముగించేసారు. నితీష్‌కుమార్ గవర్నర్ అర్లేకర్‌ను ఈ సాయంత్రమే కలుస్తారు. ఎట్‌హోం ప్రాతిపదికన గవర్నర్ అర్లేకర్ రాజ్‌భవన్‌లో ≫2





శుక్రవారం గణతంత్ర వేడుకల్లో సాయుధ దళాల వందనం స్వీకరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, చిత్రంలో సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, పెరేడ్‌ను తిలకిస్తున్న సిఎం జగన్ , అధికారులు

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం

≫నెరవేరుస్తున్నామన్నారు.డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కోన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. రూ.3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా,వైద్య, ఆరోగ్యం,వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో1 5లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా న్నరు.ప్రతి నెలా ఒకటో తేదినే అరు వ్వాలందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు.పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు.విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా ప్రభుత్వం భావిస్తోందన్నారు.ఇప్పటి వరకు రూ.34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు.మనబడి నాడు,నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.రాష్ట్రం పెట్టుబడిదారులకు,పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేశామన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు. ఈ పథకం ద్వారా1వ తరగతి నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు.సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి,55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు. కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికి అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు.వచ్చే విద్యా సంవత్సరం మరో అయిదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు. సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్ధులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు.మూలలంక, మచిలీపట్టణం,రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి,దర్యాప్తు చేసి,శిక్షను విధించడం జరుగుతుందన్నారు.ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీలంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.విభిన్నజాతులు,భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు.పటిష్టమైన రాజ్యాంగం,తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు.ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు.ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను,హక్కులను,స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు.పాలనా,అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు.వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు.హైదారాబాద్,బెంగుళూరు, చైన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు,ప్యామిలీ డాక్టర్,జగనన్న ఆకోగ్యసురక్ష,ఆరోగ్యఆసరా కార్యక్రమాలతో అనుహ్యాఫలితాలను సాధించిందన్నారు. వ్యవసాయరంగంలో అనుహ్య అభివృద్ధి చేసామని,ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు.భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు.104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.పెన్షనుర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.దాదాపు 66లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు,ఉద్యోగులకు,పోలీసులకు,ఇతర శాఖ అధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సత్కరించారు.ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు,శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ పాల్గొన్నారు,రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో పాఠశాల విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ(ఆరోగ్యశ్రీ) సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

≫ పైగా పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.బ్రిటిష్ సామ్రాజ్య వాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో నాయకత్వం వహిం చిన మన పూర్వీకులు,నాయకులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశాన్ని ఏడు దశాబ్దాల కుపైగా ప్రగతిపథంలో ముందుకు నడిపే దిశలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉపకరిస్తోం దన్నారు.ఇప్పటికి రాజ్యాంగం మనకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.పేదరికం లేని ఒక వ్యవస్థను నిర్మించే క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.పేదలకు నాణ్యమైన ఆహారంతో పాటు వారికి మంచి ఆర్థిక చేయూతతో పాటుగా సొంత ఇంటి సదుపాయాన్ని కల్పిస్తోందన్నారు.పేదల విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తోం దన్నారు.వైద్యరంగంలో వినూత న్న మార్పులు చేస్తోందన్నారు.పేదవారికి ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించిం దన్నారు.ఆరోగ్యఆసరా ద్వారా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తోందన్నారు.గ్రామ సచివాలయాల్లో 560లకుపైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు_న్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెస్ట్ ను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు కృషి అపూర్వమన్నారు.ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.సేవలను విస్తృతం చేసామన్నారు.రూ.1000నుంచి ఆరోగ్యశ్రీ సేవలు వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను రూ.25లక్షల వరకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జగనన్నఆరోగ్య సురక్ష మంచి ఫలితాలను సాధిస్తున్నాయన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలను అందుకున్న రాష్ట్రంలో వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు.విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్న సందర్భంలో రాష్ట్రాభివృద్ధిని వివరించే ప్రత్యేక శకటాలను తిలకించారు.ఉత్సవాలు ఆద్యంతం ఆయన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న అధికారులను అభినందించారు.

# ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

≫ ప్రత్యేకహోదా ఇవ ్వని పార్టీలకు మద్దతు తెలపబోమని ప్రజలు ప్రమాణం చేయాలి.ఎవరూ కితాబు ఇవ్వకపోతే నా విలువ ఎక్కువ కాదు..తక్కువా కాదు.నేను వైఎస్ఆర్ కుమార్తెను అయినప్పుడు వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను.నా కుమారుడికి వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను.నాకుమారుడికి వైఎస్ రాజా రెడ్డి అను పేరు పెట్టుకున్నా నాకు చాలా దగ్గర మనిషి కొండా రాఘవరెడ్డి కూడా నేను అడిగి పాదయాత్ర చేశానని మాట్లాడారు.మీ ఆరోపణలు నిజం కాదని నేను ప్రమాణం చేయగలను.మీరు చేయగలరా..అక్రమంగా సంపాదించు కోవడానికి నాభర్తతో జగన్ వద్దకు వెళ్లానని అభాండాలు వేస్తున్నారు.ఇవాళ్టి వరకూ ఏదీ ఆశించి నా అన్న వద్దకు వెళ్లలేదు.దానికి సాక్ష్యం మా అమ్మే.మీకు దమ్ముంటే మా అమ్మను అడగండి అని షర్మిల వ్యాఖ్యానించారు.వైఎస్సార్ కి జగన్ కి ఆకాశం, భూమికి ఉన్నత తేడా ఉంది.వైఎస్సార్ హాయాంలో రైతు రారాజు ఎన్నో పథకాలు పెట్టాడు.ఇప్పుడు జగన్ అన్న హాయాంలో వ్యవసాయం అంటే దండుగ.పంట వేసుకోవడం దండుగ అన్నట్లు తయారయ్యింది.ప్రభుత్వం ఉచితంగా చదివిస్తుంది అని వైఎస్సార్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పెట్టారు.ఇపునపడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పత్తాకు లేదు. ఆంధ్రలో 19 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారు. ఇక ప్రత్యేక హోదాపై బాబు, జగన్ అన్న మాట్లాడింది లేదు.బీజేపి తో దోస్తీ కోసం బాబు, జగన్ ఆన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టారు. హోదా గురించి రాగం పాడి, నిరాహార దీక్షలు చేసినా వాళ్ళు బీజేపీ కి బానిసగా మారారు.25 మంది ఎంపీలు ఇస్తే హోదా తెస్తా అన్నారు. నిజమే అనుకొని అధికారం ఇస్తే ఒక్కరోజు హోదా పై మాట్లాడింది లేదు.హోదా కాదు కదా కనీసం ప్రత్యేక ప్యాకేజీ కూడా లేదు. ఒకరు ఒక రాజధాని, మరొకరు మూడు రాజధానులు. ఇప్పుడు మనకు ఎన్ని రాజధానులు ఉన్నాయో అర్థం కాని పరిస్థితి .పోలవరం లేదు హోదా లేదు రాజధాని లేదు ఉన్న వన్నీ అప్పులు కనీసం విజయవాడ కో విశాఖ కో మెట్రో రైల్ కూడా లేదు ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు. ఈ 5 ఏళ్లలో రాష్ట్రానికి ఏం సాధించారు అంటే గుండు సున్నా.స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. బీజేపీ కి బి టీమ్ లా మారారు ఒక్క సీట్ లేని బీజేపీ రాష్ట్రాన్ని శాసిస్తుంది.వీళ్ళు బానిసలు కాదు కట్టు బానిసలు. వీళ్ళు బానిసలు అయ్యింది చాలక రాష్ట్ర ప్రజలను బానిసలు చేయాలని చూస్తున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే వీళ్ళతో కాదు.రాష్ట్రంలో కేంద్రం కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది.పోలవరం పూర్తి చేయాలి అంటే కాంగ్రెస్ రావాలి హోదా కోసం ఇప్పటికే రాహుల్ గాంధీ తొలి సంతకం హామీ ఇచ్చారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్తాం.పులి కడుపున పులే పుడుతుంది. నేను వైఎస్సార్ రక్తం, ఎవరు అవునన్నా, కాదన్నా నేను వైఎస్ షర్మిలా రెడ్డి, వైఎస్సార్‌ను అభిమానించే వాళ్ళు ఆయన ఆశయాలను కూడా కాపాడాలి. విమర్శ చేయడం నా ఉద్దేశ్యం కాదు. వైఎస్సార్ పాలనకు, జగన్ అన్న గారి పాలనకు చాలా వ్యత్యాసం ఉంది. వైఎస్సార్ జలయజ్ఞం పై ఎంతో దృష్టి పెట్టారు. వైఎస్సార్ కాలంలో బడ్జెట్‌లో దాదాపు 15 శాతం నిధులు కేటాయించారు. అందుకే ఆనాడు ప్రాజెక్ట్ లు నిజ రూపం దాల్చాయి వైఎస్సార్ హాయాంలో పోలవరం పనులు 32 శాతం పనులు పూరినత చేశారు.రైట్ కెనాల్ మొత్తం పూర్తి చేశారు. 5 వేలకోట్లు ఖర్చు చేశారు.వైఎస్సార్ మరణం తర్వాత ప్రాజెక్ట్ పక్కన పడింది. చంద్రబాబు వచ్చినా జగన్ అన్న గారు వచ్చినా ప్రాజెక్ట్ ముందుకు కదలలేదు .వైఎస్సార్ 17శాతం నిధులు కేటాయిస్తే జగన్ అన్న గారు కేవలం 2.5శాతం ఖర్చు పెట్టారు. వైఎస్సార్ పాలనకు, జగన్ అన్న పాలనకు పొంతనా లేదు. పోలికా లేదు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిఈ ఘనసమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేతలు, గిడుగు రుద్ర రాజు, పల్లం రాజు, కొప్పుల రాజు, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

≫ఆయనకు ప్రత్యేక పరిస్థితులు ఉండి ఉంటాయన్నారు. గటుక్కున ఒక మాట అనేలా చేస్తుందన్నారు. అది మనం అర్థం చేసుకోవాలన్నారు.. అయితే క్షేత్రస్థాయి పరిస్థిఉతలు ఉండి ఉంటాయన్నారు.. మొన్నటికి మొన్న లోకేష్ మా నాన్నగారే సిఎం అని మాట్లాడారని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నేను పెద్ద మనసుతో స్పందించలేదన్నారు. వాళ్ల పొత్తు ధర్మం మర్చిపోయి మాట్లాడుతున్నారు.. మీరుకూడ మాట్లాడొచ్చు కదా.. అని కొంతమంది మాట్లాడుతున్నారని, పొత్తును ఇబ్బందికి గురిచేసేలా మాట్లాడటం చాలా తేలిక అని.. నిలబెట్టటం చాలా కష్టం అని అన్నారు.

**జగన్ సొంత చెల్లినే వదల్లేదు:** జనసే ఎందుకు సింగిల్‌గా వెళ్లకూడదు అన్న ప్రశ్న కొంతమంది నుంచి తలెత్తిందని, మనం బలాన్ని ఇచ్చేవాళ్లమవుతున్నాం.. తీసుకునేవాళ్లు అవటం లేదని, 53 స్థానాలు తీసుకోవాలి.,70 స్థానాలు తీసుకోవాలని కొంత మంది చెప్పారన్నారు.. ఇవాళ నాకు సలహాలు చెప్పేవారు 2019 సార్వత్రి ఎనినకల్లో 153 స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలో నిలిపితే కనీసం 30-40 స్థానాల్లో గెలిపించలేకపోయారన్నారు. కనీసం నన్ను కూడ గెలిపించలేకపోయారన్నారు. ఆ రోజు గెలిపించి ఉంటే ఈరోజు మాట్లాడటానికి సంపూర్ణంగా హక్కు ఉండేదన్నారు.. మనం ఒంటరిగా వెళ్తే కచ్చితంగా కొన్ని సీట్లు సాధిస్తామని, ప్రభుత్వంలో అడుగుపెడతామో లేదో తెలియదు.. జగన్ అనే వ్యక్తి సొంత చెల్లినే వదలని వారని, మనల్ని ఎలా వదులుతారని అనానవరు. ఈ సందర్భంగా వైకాపా నాయకులకు కూడ నా సలహా ఇస్తున్నానని, ఊరంతా శత్రువుల్ని పెట్టుకున్న నాయకుడి వెంట మీరు నడుస్తున్నారని, వైకాపా నాయకులు జాగ్రత్త పడాలన్నారు. రేపుమీకు కష్టం వసేనత మళ్లీ పవన్‌కళ్యాణ్ దగ్గరకేరావాలని గుర్తుపెట్టుకోండి అని అన్నారు. కక్షపూరితంగా ఉంటే సమాజం విడిపోతుదని, అందుకే నన్ను తిట్టినా భరించి ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు బాగుండాలని, కక్షలు పెట్టుకుంటే విధ్వంసం తప్ప నిర్మాణం ఉండదన్న ఉద్దేశ్యంతోనే అన్నింటినీ భరిస్తానని అన్నారు.

**రాష్ట్ర భవిష్యత్తే ఇరు పార్టీల ఉమ్మడి కార్యాచరణ:** టిడిపితో పొత్తు విషయానికొస్తే ఒక్క మాట ఎక్కువ , తక్కువ ఉండవచ్చున్నారు. పైస్థాయి నాయకులు మాట్లాడే మాటల వల్ల కిందిస్థాయిలో కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉండొచ్చున్నారు.. పొత్తులో కొన్ని ఆటుపోట్లు తప్పవన్నారు. భరించాలని అన్నారు. మనందరికీ కావాల్సింది ప్రజా సంక్షేమం అన్నారు. ప్రజలకు ఎలాంటి భవిషనయత్ చూపాలన్నదే ఉమ్మడి కార్యాచరణగా ఉంటుందన్నారు.. ఉమ్మడి రాజకీయ కార్యాచర;ణలో స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్ల వరకు జనసేన మూడో వంతఉ సీట్లు తీసుకుంటుందన్నారు.. కనీసం మూడోవంతు మనం వార్డు మెంబర్లుగా ఉండాలనానరు. అన్నింటినీ ముందుకు తీసుకువెళ్తామన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో వారు రెండు సీట్లు ప్రకటించారు. రిపబ్లిక్ డే రోజున ప్రత్యేక పరిస్థితుల్లో నేను కూడా రెండు సీట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. రిపబ్లిక్ డే రోజు 'ఆర్' బాగుంది అన్పించిందని, అందుకే రాజోలు, రాజానగరం సీట్లు నేను ప్రకటిస్తున్నానని పవన్ కరతాళ ధ్వనుల మధ్య అన్నారు.. జనసేన-టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ ఇస్తాయని నమ్ముతున్నానని, ఈ పర్యాయం నన్ను నమ్మండి.. వ్యూహం నాకు వదిలేయండి అని పేర్కొన్నారు.

# వచ్చే 17న జిఎస్ఎల్‌వి-ఎఫ్14 ప్రయోగం

≫ నుంచి ప్రయోగిస్తోందన్నారు. షార్‌లో వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని, దీనిద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నట్లు చెప్పారు.

**రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి..** శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న తమిళనాడుకు చెందిన కులశేఖర పట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదికను రెండేళ్లకు అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు షార్ డైరెక్టర్ రాజరాజన్ చెప్పారు. అక్కడి నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మొదటిగా ప్రయోగిస్తామన్నారు. ఇప్పటికే ప్రయోగ వేదిక పనులు జరుగుతున్నట్లు ఆయన చెబుతూ భవిష్యత్‌లో కేవలం ఎస్ఎస్ఎల్‌వి వంటి చిన్నతరహా రాకెట్లు మాత్రమే కాకుండా భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలను కూడా కులశేఖరపట్టణం నుంచి ప్రయోగిస్తామని తేల్చారు. శ్రీహరికోటలోను ఎక్కువ రాకెట్ ప్రయోగాలు జరపడానికి మూడవ ప్రయోగ వేదికను సిద్ధం చేస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని ఆయన అన్నారు. చంద్రయాన్-4 ఉపగ్రహాన్ని కూడా ఇస్రో షార్ నుంచి ప్రయోగించనుందని రాజరాజన్ చెప్పారు. అయితే బెంగళూరు శాటిలైట్ సెంటర్‌లో ఈ ఉపగ్రహ తయారీపూర్తయిన తర్వాత ప్రయోగ సమయం నిర్ధారణ అవుతుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి క్రూ మాడ్యూల్ తరహా ప్రయోగాలు, టెస్ట్ వెహికల్ ప్రయోగాలు శ్రీహరికోట నుంచి ముందస్తుగా జరిపి మానవ రహిత ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మానవ సహిత గగన్‌యాన్ ఉంటుందని చెప్పారు.ఈలోగానే అంతరిక్షంలో ఇస్రోకు సంబంధించిన స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటివి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఐ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

# బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

≫ తేనీటి విందును ఏర్పాటుచేస్తారు. ఈపరిణామాల్లో కీలక మిత్రపక్షం అయిన ఆర్జేడినుంచి ఏ ఒక్కరు కూడా నితీష్‌కుమార్‌తో లేరు. ఈనెల 28వ తేదీ జనతాదళ్‌యునైటెడ్ బాస్ నితీష్‌కుమార్ తన అన్ని కార్యనరకమాలను రద్దుచేసుకున్నారు. 2022లో బిజెపినుంచి ఆర్జేడికి వెళ్లడంద్వారా ఆయనకు పల్టూ కుమార్ అన్న నిక్‌నేమ్‌కూడాపెట్టారు. 2017నాటి విధేయతకు చెక్‌పెట్టి ఆర్జేడితో చేతులు కలిపి 2022లో ముఖ్యమంత్రిగా వచ్చారు. అందరూ అనుకున్నట్లుగానే మళ్లీ ఎన్డీయేలోకి నితీష్‌కుమార్ వచ్చేస్తారన్నది నిజమయింది. ఇపుడు అసెంబ్లీ స్పీకర్‌ను నామినేట్‌చేయడం, కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ప్రతి నలుగురు ఎమ్మెల్యేల్లో ఒకరికి మంత్రిపదవి వారిలో కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని నిర్ణయించారు. నితీష్‌కుమార్‌రాకపై బిజెపి వర్గీయులు నితీష్ ఘర్‌వాపసీ అని సంభోదిస్తున్నారు. అలాగే లోక్‌సభ స్థానాల్లో తగ్గింపు లేకుండాచూస్తారు. 2019 లో పార్టీ 17 స్థానాల్లో పోటీ చేసి 16స్థానాలు గెలిచింది. ఈసారి 12నుంచి 15 స్థానాలే ఇస్తారని అంచనా. మిగిలినస్థానాల్లో ఎన్డీయే మిత్రపక్షాలకు స్థానం కల్పిస్తారు. ఇటీవలే గత ప్రభుత్వంలోని మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ ఇప్పటికీ తలుపులు మూసుకోలేదన్న వ్యాఖ్యలు నేటి పరిణామాలకు సంకేతాలిచ్చాయి. సాధ్యాసాధ్యాలకు రాజకీయాలు ఒకక్రీడలు వంటవిని ఏదైనా జరగవచ్చని మోడీ అన్నారు. గడచిని 11 ఏళ్లలో నితీష్‌కుమార్ బిజెపితో తిరిగి సమన్వయం చేసుకోవడం వెనుక ఆయన పార్టీ పరంగా విఫలం కావడమేనని తెలుస్తోంది. బిజెపికి సానుకూలంగా ఇపుడు రాష్ట్రాన్ని మారుస్తున్నారని ఇండియా మిత్రులు చేస్తున్న వ్యాఖ్యలకు నితీష్ ధోరణులు బలాన్ని చేకూర్చాయి. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి ఆయన పార్టీ హిందూస్థాన్ ఆవామ్ మోర్చా జెడియు మిత్రపక్షమే. ఇపుడు రాష్ట్రప్రభుత్వంలో భాగం అవుతోంది. అధ్యక్షుడు మాంఝి మాట్లాడుతూ ఇండియా కూటమినుంచి నితీష్ వచ్చేస్తారని తానెప్పుడో చెప్పానని ప్రకటించారు. ఈ ఆకస్మిక టైఅప్‌పై ఆర్జేడి అధినేత డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌మాట్లాడుతూ బిజెపి భయాందోళనలు తెలుస్తున్నాయని అన్నారు. దీనికితోడు ఇటీవలికాలంలో జెడియు ఎమ్మెల్యేల్లో అత్యధికభాగం తరచూ తేజస్విని కలుస్తుండటంపై నితీష్‌కు భయం పట్టుకుందని ఆర్జేడీ వర్గాలుచెపతున్నాయి. అందువల్లనే అధ్యక్షుడిని హటాత్తుగా తొలగించి తానే అధ్యక్షుడుగా ప్రకటించుకున్నారని, ఇపుడు అధికార మార్పిడి కూడా ఇందులోభాగమేనని ఆర్జేడి సీనియర్లు వాదిస్తున్నారు. ఇప్పటికే నితీష్‌కుమార్‌పై జెడియునేతలు సంజయ్‌ఝా, అశోక్‌చౌదరిలు బిజెపితో టైఅప్ చేసుకోవాలని ఒత్తిడి పెంచారు. జూనియర్ హోంమంత్రి నిత్యానంద్ రాయ్‌కూడా మాంఝితో సంప్రదింపులు జరిపి ఆయన్ను సర్దుబాటుచేసారు. అయితే ఇండియా కూటమిలోని నాయకులు మాత్రం ఇప్పటికీ నితీష్‌పట్ల ఆశావహదృక్పథంతోనే ఉన్నారు. నితీష్ కూటమిలో భాగస్వామిగానే ఉంటారని బిజెపిని బయటకు పంపించేయాలని చెప్పిన ఆయనపై మాకు నమ్మకం ఉందని ప్రకటించారు. ఆర్జేడి ప్రతినిధి శక్తియాదవ్‌మాట్లాడుతూ ఈ టైఅప్ బిజెపి భయాన్ని తెలియచేస్తోందని చెప్పారు. ముందు రాహుల్‌చేపట్టిన జోడోయ ఆత్రలో పాల్గొనేది లేనిదీ కూడా స్పష్టంచేయలేదు. ఈ ఆకస్మికపరిణామాలకు ముఖ్యకారణం ఆర్జేడీతో వచ్చిన భేదాలేనని తెలుస్తోంది. లాలూ యాదవ్‌కుమార్తె రోహిణి ఆచార్య సోషల్‌మీడియా పోస్టులు, ఇండియా కూటమితో తెగతెంపులుచేసుకోవాలనుకకుంటున్నట్లు వచ్చిన ప్రచారం, పైగా నితీష్‌పేరును గవర్నర్; పిఎం అభ్యర్థిగా కూడా నరపకటించకపోవడం వంటి అంశాలే నితీష్‌కుమార్ అధికార మార్పిడికి దారితీసాయని చెపుతున్నారు.



తేనీటి విందులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్

# రాజ్‌భవన్‌లో తేనీటి విందునిచ్చిన గవర్నర్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర ్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార,తేనీటి విందును ఇచ్చారు.శుక్రవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు.సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నం జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు సాధారంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,మంత్రి,జోగిరమేష్,,మంత్రి రోజా ,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎంపీ కేశినేని నాని,ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయ్,డీడీ స్వర్ణలత,ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్,తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయ బాబు.రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్,హైకోర్టు న్యాయమూర్తులు,వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార,అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు ు.ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను,చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్‌లతో కొద్ది సేపు ముచ్చటించారు.

# అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి: స్పీకర్ తమ్మినేని

≫ నోటీసుతో జత పర్చిన న్యూస్ క్లిపింగ్స్‌లు నిజమైనవో,మార్ఫింగ్ చేసినవో నిర్ధారించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. 30 రోజుల సమయం కుదరదని స్పీకరు స్పష్టం చేసారు.
నోటీసులతో పాటు పేపర్,మీడియా క్లిప్పింగ్‌లను ఎమ్మెల్యేల వాట్సాప్ కు పంపామని స్పీకరు కార్యాలయం తెలిపింది. మొత్తం టీడీపీ, జనసేన ఎంఎంఎల్‌తో కలిపి 9 మందికి స్పీకరు అనర్హత పిటిషన్లపై విచారణకు రావాలని ఆదేశించారు.అయితే పై నలుగురు రోజు లు గడువు కోరగా స్పీకరు అంగీకరించలేదు.

## వారం - వర్జ్యం

తేది : 27-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ రా.3.37, ఆశ్లేష మ.1.00
వ.రా.2.26-4.13
దు.ఉ.6.49-8.22, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.40-8.25
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వారఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్పల ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మధ్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# మహిళలు, అణగారిన వర్గాలకు న్యాయ సేవల్లో ప్రాధాన్యం

## హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్



**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి**: ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులన్నిటి రూల్ ఆఫ్‌లా పరిరక్షిస్తోందని గుర్తు చేసారు. రాజ్యాంగం ద్వారా అందించిన హక్కుల్లో అతివి ముఖ్యమైంది ఓటు హక్కు అన్నారు. విద్యాహక్కు కనీసవేతన హక్కు వంటి వివిధ హక్కులను రాజ్యాంగం కల్పించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైకోర్టు అడ్వోకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్, హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్ల రామయ్యను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణ మాదిగకు చంద్రబాబు నాయుడికి కలిసి కొన్ని అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నేతల టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్యను టిడిపి జాతీయ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ పంపిన లేఖను వర్ల రామయ్యకు అందజేశారు. ఈవిషయాన్ని చంద్రబాబు దృష్టికి తప్పక తీసుకెళ్తానని వర్ల రామయ్య ఎమ్మార్పీఎస్ ప్రతినిధులకు తెలిపారు.

# ప్రజాతంత్ర భారతావనికి వందనం

## - రైల్వేలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రైల్వేలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డివిజన్ సాధించిన అభివృద్ధిని వివరిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. డిఆర్ఎం వినీత్ సింగ్ త్రివర్ణ పతాక ఆవిష్కరణ గావించి, జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్ సాధజంచిన పురోగతిని వివరించారు. అనంతరం రైల్వే రక్షక దళం, భారత స్కౌట్స్, గైడ్స్, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమాండెంట్ టి. మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాతవతి గజలక్షి, ఎఎస్‌సి బివన్ మిశ్రా, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు అక్కిరెడ్డి, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, మనోజ్, శ్రావణ్ కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే జంక్షన్ కేంద్రంలో స్టేషన్ మేనేజర్ జార్జ్ దానియల్, డీ జిల్ షెడ్‌లో జరిగిన కార్యక్రమంలో సీసనియర్ డిఎంఇ మంగాచార్యులు, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతీ గజలక్ష్మి, రైల్వే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, విద్యుత్ లోకోషెడ్‌లో సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో కార్యదర్శి మల్లికార్జున, రైల్వే కార్మిక సంఘాల కార్యాలయాల్లో విజయ్‌కుమార్, ప్రభాకర్, సాయిబాబా రైల్వేలోని గణతంత్ర దినోత్సవ విశిష్ట తను వివరించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పోలీసు జిల్లా కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి పతాక ఆవిష్కరణ గావించి పోలీసు సమర్పించిన గౌరవ వందనంఆన్ని స్వీకరించారు. నేరాల కట్టడికి పోలీసులు కనబరుస్తున్న నిబద్ధతను ప్రశం సించారు. ఈసందర్భంగా నేర పరిశోధనలో, నేరా లను కట్టడి చేయడంలో తన ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సేవా పతకం సాధించిన గుంతకల్లు ఐఆర్‌పి నా గేష్‌బాబుతోపాటు, పలువురికి ఎస్పీ చౌడేశ్వరి ఉత్తమ సేవా పత కాలను, నగదు బహుమతులను ప్రధానం చేశారు.

# జనసేన కేంద్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుక



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జనసేన పార్టీకేంద్రకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరంచి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. రాష్ట్రప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీచైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షుడు పాల్గొన్నారు.



# సమస్యను జఠిలం చేసి పేదలను బలిచేయొద్దు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేతపై సర్కారుకు లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలనతో ఖజానా ఖాళీచేసిన జగన్‌మోహన్‌రెడ్డి 'ఆరోగ్యశ్రీ' నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు దాదాపు రూ.1200 కోట్ల బకాయిలు పెట్టటంతోరాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. సిఎం సొంత జిల్లా కడపలో సైతం ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయటంతో పేదోళ్ల వైద్యం గాలిలో దీపంలా మారిందన్నారు. బకాయిలు విడుదల చేసి సమసనయను పరిష్కరించటంలో చొరవచూపని ప్రభుత్వం.. ఆసుపత్రులను డీలిస్టు చేస్తూ బెదిరింపులకు దిగటందారుణమన్నారు.. అత్యవసర వైద్యసేవల విషయంలోప్రభుత్వ నిర్లక్ష్యానికి అమాయకులను బలిపశువులుగా మార్చొదన్నారు. లక్షలాది పేదల ప్రాణాలతో కూడుకున్న ఆరోగ్య సేవల విషయంలో మొండివైఖరి విడనాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వానికి విజప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.



# సమసమాజ స్థాపనకు పునరంకితం కావాలి

## -ఉండవల్లిలో గణతంత్ర వేడుకలో చంద్రబాబు పిలుపు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాల నుంచి, ఆకాంక్షల నుంచి ఊపిరి పోసుకున్న రాజ్యాంగం అమలు ద్వారా మనం సాధించిన సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పురోగతిని దేశ ప్రజలు ఇవాళ సగర్వంగా గుర్తుచేసుకుంటున్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ ప్రజలందికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు అని తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లి లోని ఆయన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. గణతంత్ర శుభవేళ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు, సమసమాజ నిర్మాణానికి, పేదరిక వ్యవస్థ నిర్మూలనకు పునరంకితమవుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా చంద్రబాబు మిఠాయిలు పంచి భద్రతా సిబ్బందికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబుతో భద్రతాసిబ్బంది కలిసి గ్రూప్‌ఫొటోలు దిగారు.

# తిరుమల సమాచారం

# ఆకట్టుకున్న ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థుల ప్రదర్శన



**తిరుమల.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో నిఘాభద్రత విభాగంకు చెందిన జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రూప్‌డ్రిల్, పేలుడుపదార్థాలను ,మాదక ద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, ఫైర్‌జంప్, వస్తువులను జాగ్రత్తగా కాపాడటం పరారవుతున్న సంఘవిద్రోహులను గుర్తించి పట్టుకోవడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి. డాగ్‌స్క్వాడ్ ఇన్‌ఛార్జి రమణ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. లీలా,ఇందు, గంగా,టైగర్, హని జాగిలాలు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శనలో పాల్గొని ప్రతిభను చాటాయి. గణతంత్రవేడుకల్లో భాగంగా టిటిడి భద్రత సిబ్బంది కవాతు ఆకట్టుకుంది. ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థులు సంఘటన మహాయజ్ఞం కీర్తనను సుమధురంగా ఆలపించారు. అనంతరం విధుల్లో ఉత్తమ సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 39మంది అధికారులు, 264మంది ఉద్యోగులకు, స్విమ్స్‌లో ఇద్దరికి, ఎస్వీబిసిలో 7మంది ఉద్యోగులకు ఐదుగ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, విఎస్ఓ బాలిరెడ్డి, ఏవిఎస్ఓ సతీష్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాలుగున్నరేళ్లలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు

## - ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు,

## - గణతంత్రదినోత్సవ వేడుకల్లో టిటిడి ఛైర్మన్, ఇఓ

**తిరుపతి.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన హిందూ ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో నాలుగున్నరేళ్ళలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు నిర్వహించామని, ఆలయాల నిర్మాణం చేపట్టామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. టిటిడి ఆధ్వర్యంలో తొలిసారిగా దక్షిణభారతదేశంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలతో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె శస్త్రచికిత్సలు,గుండె మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. 75వ గణతంత్రదినోత్సవ వేడుకల్లో భాగంగా



శుక్రవారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం పెరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమానికి టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా, అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశాన్నుద్దేశించి ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్రదినోత్సవంగా 1950 జనవరి 26నుండి జరుపుకుంటున్నామన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ ఈ పర్వదినాన స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం టిటిడి అందిస్తున్న సేవలు, భక్తులకు సౌకర్యాల కల్పన, ఆలయంలో విశేష ఉత్సవాలు, భక్తులకు దర్శనం,వసతి, కోటి హనుమాన్‌చాలీసా పారాయణం, గోవిందకోటి, అఖండపారాయణాలు, శ్రీనివాసదివ్యానుగ్రహహోమం, భక్తుల భద్రత, భక్తులకు పేలింక్ ఎస్ఎంఎస్ సేవలు, గదుల కాషన్‌డిపాజిట్ రీఫండ్, శ్రీవాణి ట్రస్ట్ సేవలు, ఆలయాల నిర్మాణం తదితర వాటిపై వివరించారు. విద్యాసంస్థలు, గోసంరక్షణకు పెద్దపీట, టిటిడి ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఫిబ్రవరి నెలాఖరులోపు ఇళ్ళస్థలాలు తదితర విషయాలను ఇఓ వెల్లడించారు. అనంతరం చక్కటి పరేడ్ ఏర్పాటుచేసిన భద్రత విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, విఎస్ఓ బాలిరెడ్డి, ఏవిఎస్ఓ సతీష్‌కుమార్ ,ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయజెండాను ఆవిష్కరించి, భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు.




# మున్సిపల్ ఉద్యోగుల కృషి వల్లే బెజవాడకు అవార్డు

## కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త** ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్డింగ్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వసీం బేగ్‌కు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందచేశారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ఆయన ప్రతిభా పురస్కారాలతో సన్మానించారు. ఈయనతో పాటు చీఫ్ సిటీ ప్లానర్ జి.వరప్రసాద్,టిపిఓ రమణారెడ్డిలకు కూడ ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో చేస్తే ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలందుతాయన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు చేసిన కృషి వల్లే దేశంలో బెజవాడ మున్సిపాలిటీకి మంచి గౌరవం దక్కిందని, దీనికి పాటుపడిన ప్రతి ఉద్యోగికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు.

# భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

## - చట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలను అందించాలి

## - గణతంత్ర వేడుకల్లో విజయసాయిరెడ్డి



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైకాపా పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.. విజయసాయిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయనమాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు అంబేద్కర్ లాంటి మహనీయుల మార్గదర్శకత్వంలో రూపొందిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత నాటి నుంచి ఇప్పటికీ మార్గదర్శకంగా నిలబడి ఉందన్నారు.. తర్వాత కాలక్రమేణా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు సవరణలు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.. భారత రాజ్యాంగం ఒక పవిత్రమైన గ్రంథం అని, దాన్ని అంత పటిష్టంగా రూపొందించారని అన్నారు. అందుకే ఈరోజుకూడా దేశ సమగ్రతకు భంగం ఏమాత్రం కలగకుండా కొనసాగుతోందని తెలిపారు.. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ఎటువంటి దుష్టశక్తులు, శత్రువులు ఎవరూ ఏమీ చేయలేని విధంగా మన రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు జరుగుతోందని అన్నారు. ఎన్నికల ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడాలన్న విధానానికి ప్రతిపదికగా ఈ రాజ్యాంగాన్ని రూపొందించటం జరిగిందని పేర్కొన్నారు.. మన రాజ్యాంగం వల్ల స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్యలు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతూ ప్రభుత్వాలు మారుతున్నాయని అన్నారు. ఎంతటి కుటుంబాలైనా, ఎంతటి కుటుంబమనా ఏకపక్షానికి అవకాశం లేకుండా ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా చట్టసభలకు వెళ్లేవిధంఅ రాజ్యాంగ వ్యవస్థ రూపొందించటం అభిలషనీయమని పేర్కొన్నారు.. మన పక్కదేశం పాకిస్థాన్‌తో పోల్చిచూస్తే మన రాజ్యాంగం గొప్పదనం ఎటువంటిదో అర్థమవుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించిన స్వాతంత్ర్య సమరయోధులు,నాయకులు, మేధావులు, బిఆర్ అంబేద్కర్ లాంటివారు మనకి మార్గదర్శకులుగా వీరంతా, చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు... ఈ రాజ్యాంగాన్ని అవసరమైన విధంగా మార్పులు, చేరువలు చేసుకుంటూ దాన్నిచట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలకు ఈ రాజ్యాంగానిన అందించాలన్న అంశాన్ని గుర్తుపెట్టుకుని అన్ని రాజకీయపార్టీలు కూడ నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, రామచంద్రారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రవిచంద్రరెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, పలువురుకార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వెంకయ్యనాయుడు, చిరంజీవిలకు సిఎం జగన్ అభినందనలు

## - రాష్ట్రానికి గర్వకారణమన్న సమాచార మంత్రి వేణు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడుగారికి, సినీ నటుడు శ్రీ చిరంజీవి గారికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుల్లో ఒకటైన పద్మవిభూషణ్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. వారికి తన అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మ అవార్డులను దక్కించుకున్న వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి గారికి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారికి శుభాకాంక్షలు తెలియ చేసిన మంనరతి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ. మన తెలుగు జాతి ఔనత్యాని దేశమంతటా తెలియచేసిన మన దేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, మన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వరరావు గారి తరువాత చిరంజీవి గారు అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డులను దక్కించు కోండం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ బిసీ సంక్షేమశాఖ, సమాచార మరియు సినిమా టోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలియచేసారు.

# భారతపౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజు

## - టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం టిడిపి జాతీయ కేంద్ర కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. పార్టీ నేతలు అశోక్‌బాబు, టిడి జనార్ధన్, వర్ల రామయ్య, మొహమ్మద్ నసీర్, పీతలసుజాత, గురజాల మాల్యాద్రి, కోవెలమూడి నాని, గురుమూర్తి, ఏవీ రమణ, బుచ్చిరామ్ ప్రసాద్, నసీర్, దారపనేని నరేంద్ర, అఃల్, హాసన్ బాషా, శంకర్‌నాయుడు, పేరయ్య, వల్లూరి చిన్ని కిరణ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు. భారత దేశానికి భారత పౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజని అన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చాక మనకు మనం స్వయం పరిపాలనను ప్రారంభించుకున్న రోజని అన్నారు. నాడు ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి అత్యంత పేదరికం అనుభవించిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ రచన చేపట్టాల్సిందిగా అభ్యర్థించారని అన్నారు.. నాడు దేశంలో ఉన్న నాటి పరిస్థితులతోపాటు అన్నివర్గాలు, కులాలు, మతాలు, ప్రాంతాలతోపాటు భిన్నభాషలు,విభిన్న సంస్కృతులన్ని ప్రతిబింబించేలా, దేశంలో సుపరిపాలన సాగేలా రాజ్యాంగాన్ని లిఃంచాలని కోరారని చాలా మంది పెద్దలు అనేక సందర్భాల్లోచెప్పారని అన్నారు. రాజ్యాంగం చెడ్డదైనా దాన్ని అమలుచేసే వ్యక్తి మంచివాడయితే రాజ్యాంగం, పరిపాలన చక్కగాముందుకు సాగుతాయని, రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలించేవాడు దుర్మార్గుడు అయితే దానికి ఏమాత్రం విలువ ఉండదని కూడ చెప్పారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రెండో విధానమే అమలవుతోందని అనాననరు.. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావటం లేదన్నారు. తనకు తాను తయారుచేసుకున్న రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు.. దీంతో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు పడుతున్నాని చెప్పారు. ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో మరలా అంబేద్కర్ రాజ్యాంగం ఎలాంటి అరమరికలు లేకుండా అమలు కావాలన్నా, స్వేఛ్ఛా స్వాతంత్ర్యంతోపాటు పౌరులు వాక్‌స్వాతంత్ర్యం పొందాలన్నా , ప్రజలంతా దుర్మార్గుడైన


JM FINANCIAL HOME LOANS

**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, స్యుషిష్ IT పార్క్, ప్లాట్ నం. 68-E, OFF దత్తాపాద రోడ్, టాటా స్టీల్ ఎదురుగా, బోరివల్లి (E), ముంబై-400 066

**స్వాధీనతా ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (అనుబంధం IV) యొక్క రూల్ 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క విభాగం 13 (4) క్రింద.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3తో చదువబడే విభాగం 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (ఇటు పై JMFHLL గా రిఫరు చేయబడును) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇటుపై దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారులకు డిమాండు నోటీసు జారీచేసినారు. డిమాండు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారులకు ఇందుమూలంగా సూచించునది ఏమనగా సదరు నిబంధనల యొక్క నిబంధన 8(1)తో చదువబడే సదరు చట్టం యొక్క విభాగం 13(4) క్రింద అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇటుపై దిగువ పేర్కొన్న ఆస్తులను JMFHLL తరఫున దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా అటుపై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న విధంగా మొత్తం కొరకు JMFHLL యొక్క ఫస్ట్ ఛార్జీకిలోబడి ఉండును.

| క్ర సం. | రుణగ్రహీత/సహరుణగ్రహీతల చిరునామా మరియు రుణం నం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | 1. స్వాధీనతా తేదీ 2. డిమాండు నోటీసు తేదీ 3. రావలసిన బకాయి మొత్తం రూలలో |
|---|---|---|---|
| 1. | శ్రీ ఇనపకుర్తి జాన్ అప్పారావు శ్రీ ఇనపకుర్తి లిఖిత ఇం.నం. 5-3-4/78, Ph 1 పంగిడిగూడెం రోడ్, పశ్చిమ గోదావరి, సాయి బాలాజీ టౌన్‌షిప్, సాయి బాలాజీ టవర్స్, జంగారెడ్డిగూడెం, ఆంధ్రప్రదేశ్-534447. **HRAJ21000017864** | ఆంధ్రప్రదేశ్ 534447, పశ్చిమగోదావరి, జంగారెడ్డిగూడెం, మార్కెట్ యార్డ్ దగ్గర, నూకాలమ్మగుడి ఎదుట, సాయి బాలాజీ టౌన్‌షిప్, 6వ లేన్, సర్వే నం. 564/2, 566/1,2లోని 1,2,3,15,16,17నం. కలిగివున్న ప్లాట్, శ్రీ సాయి బాలాజీ టవర్స్, మూడవ అంతస్తు, ప్లాట్ నం. A2 ఇం.నం.5-3-4/78. | 1. 23-జనవరి-2024 (కోర్టు కమిషనర్ ద్వారా) 2. 28-అక్టోబర్-2022 3. రూ.16,43,028/- |

ప్రదేశం : పశ్చిమ గోదావరి
తేదీ : 27-01-2024

సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున


సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# భారతావనిలో పౌష్టికాహారలేమి!


గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో చెబుతున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని,వారిలో దాదాపు ఆరేడుశాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యత రాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారు? అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం2021లో పౌష్టికాహారలోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే 30శాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్య కాలంలో 30శాతం, భారత్‌లో 16శాతం, పాకిస్థాన్‌లో 17శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెప్తున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని(ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహారలోపం కారణంగా, ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు 30 శాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగినబరువు ఉండడం లేదు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు 15యేళ్ల బాలికల నుండి 50యేళ్ల లోపు ఉన్న మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తామని ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు 3వేల 354 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగించే విధంగా కనిపిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్ద కాలంగా ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా లక్షల కోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండు పుటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికను పట్టించుకునేవారే లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాలను చేరుకోగలుగుతాం.

వేలాది వ్యర్థమైన మాటల కన్నా విన్నంతనే శాంతిని కాంతిని ప్రసాదించే సార్థకమైన మాట ఒక్కటి చాలు.



గౌతమబుద్ధుడు

సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణలో రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకాపనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతులులాంటి పనులుపూర్తి కావాల్సి ఉంది.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

### పుస్తక పఠనం అవసరం

పుస్తకం హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానదీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువుమాత్రమే. దానికి మన ముందుతరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించి శ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నోపురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలా వరకు మూతపడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడం వల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది. కారణంగా ఎన్నోప్రాపంచిక విషయాలకు మనం దూరంగా జరిగిపోవడం వల్ల వితండ వాదాలకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండాపోతుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు

రాష్ట్రంలో మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద,మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింప చేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలు చేసే మహిళలకు ఈ పథకం అవసరంలేదు. అంతేకాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగం చేసేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

-కె.రామచంద్రరావు, నల్గొండ జిల్లా

### ఉచితాలు వద్దు..

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు. అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వ్యవసాయదారులకు వడ్డీ లేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి. ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### భారత్ న్యాయ యాత్ర

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోమారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు. ఇదివరకు భారత్ జోడో యాత్ర పేరుతో దక్షిణాది నుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలలపాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకుదాకా 6,200కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది. గత పదేళ్లుగా అధికారంలో లేనందున ప్రజలను కలవడానికి యాత్ర ఎంతో ఉపయోగపడుతుంది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి

చాలాచోట్ల గ్రామాలకు, అనుబంధ గ్రామాలు ఏవైతే ఉన్నాయో, ఆ గ్రామాలను గ్రామ పంచాయతీలు చేయాలని చాలా మంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు కావడం వల్ల తమ గ్రామానికే నిధులు వస్తాయి. అలాగే రేషన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ జరుగుతుంది. గ్రామాలలో నిధులతో సిసిరోడ్లు నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ లాంటివి బాగుపడతాయి. కనుక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.

-అస్లాం షరీఫ్, జోగులాంబ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

**ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిని కానీ, అటు కేంద్రపరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతో ఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ఒర్లిఒర్లివారుపోతారు,వండుకతిని మనం పోదాం అన్నట్టుగాఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒకపక్క అవినీతి ఎక్కడ ఏరూపంలో ఉన్నా కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామని పాలకులు అరిచికేకలు పెడుతున్నా అవినీతి అధికారులు అవేమీ పట్టించుకోవడంలేదు. అవినీతి యధేచ్ఛగా విజృభించిపోతున్నది. పరాకాష్టకు చేరుకొంటున్నదని చెప్పొచ్చు. ఇంకొకపక్క అవినీతి అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన అక్రమాస్తులపై దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇది ఆగడంలేదు. తాజాగా హైదరాబాద్ రేరా కార్యదర్శిగా,మెట్రోరైలు ప్రణాళిక విభాగం అధికారిగా ద్విపాత్రాభినయం చేస్తున్న శివబాలకృష్ణ ఇంట్లో, ఆయన సమీప బంధువుల ఇళ్లలో ఏకకాలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు జరిపిన దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయలకుపైగా నగదు, కళ్లుచెదిరే ప్యాకింగ్‌లలో భద్రతపరిచిన బంగారు ఆభరణాలు, దాదాపు యాభైకిపైగా అత్యంత ఖరీదైన గడియారాలు, నలభై వరకు లాప్‌టాప్‌లు, ఐఫోన్‌లతో పాటు వివిధ బ్యాంకుల్లో కోట్లరూపాయల డిపాజిట్లు, విల్లాలు, ప్లాట్లు, భూముల పత్రాలు ఇలాంటివి ఎన్నో వెలుగు చూశాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి దాదాపు పద్నాలుగు బృందాలు మొదలుపెట్టిన ఈసోదాలు గురువారం కూడా కొనసాగాయి. ఇప్పటివరకు మార్కెట్ విలువ ప్రకారం వందకోట్ల రూపాయలకుపైగా విలువైన ఆదాయానికి మించిన ఆస్తులు కనుగొన్నారు. ఇంట్లోని బీరువాలోనే ఐదువందలు, రెండువందలు, వంద రూపాయల నోట్ల కట్టలు పెద్దఎత్తున లభించడంతో వాటిని లెక్కించేందుకుకౌంటింగ్ మిషన్‌లు తెప్పించారు. ఆయన ఒక్కరే ఈ వ్యవహారాన్ని ఇంతకాలం ఎలా నడిపారు? ఇంత భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతుంటే పర్యవేక్షించాల్సిన పైఅధికారులు ఏం చేశారు? అందులో వారికి కూడా భాగస్వామ్యం ఉందా? ఆ పైవారికి కూడా ముడుపులు అందుతున్నాయా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కీలక పాత్ర వహించిన ఒక సీనియర్ అధికారి ఆయనకు సన్నిహితంగా ఉండడంతో ఆయన పేరుతో కూడా పెద్దఎత్తున లంచాలు వసూలు చేసేవారనే ఆరోపణలు వెల్లువుకుతున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు అందరూ కొలువుదీరి ఉన్నచోటే ఈ పరిస్థితి. ఇదేకాదు మొన్న ఆమధ్య కోటి రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఒక తహసీల్దారు జైలులోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగోతరగతి ఉద్యోగి ఒకరు వందకోట్ల రూపాయలకుపైగా ఆదాయానికి మించిన ఆస్తులతో పట్టుబడ్డాడు. ఇలా చెప్పుకుంటూపోతే ముఖ్యంగా భూముల విలువలు పెరిగిన తర్వాత అంతకు పదిరెట్లస్థాయిలో లంచాలు కూడా పెరిగిపోయాయి. ఎక్కడ పట్టుకున్నా, దాడులు చేసినా లక్షలు, కోట్లు దొరుకుతున్నాయి. ఈ దాడులు కానీ, జైళ్లు కానీ, చట్టాలు కానీ ఈ అవినీతి అధికారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. అవినీతికి పాల్పడేవారి సంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, చివరకు ప్రధాన మంత్రితోసహా అందరూ పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. అవినీతిని నిర్మూలించే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి బాహాటంగానే ప్రకటించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారీ అవినీతి దేశానికి పెనుసవాలు విసురుతుందని, చెదపురుగులా పట్టి తొలిచేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర

## ఒక్క మాట

మోడీ పలు సందర్భాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న ఆ మధ్య నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ విజిలెన్స్‌యాంటి కరప్షన్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, అవినీతి కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగం అయిపోయాయని అక్రమాలకు పాల్పడినవారికి సరైనశిక్షలు పడకపోతే వచ్చేతరంమరింతగా రెచ్చిపోతుందని ఆయన హెచ్చరించారు. ఆయనే కాదు లాల్ బహదూర్‌శాస్త్రి, గుల్జారీలాల్‌నంద తదితర జాతీయ నాయకులు ఎందరో అవినీతిజిడ్డు తమకు ఏమాత్రం అంటకుండా ఎంతో ఆదర్శంగా ఉంటూ అవినీతిని నియంత్రించేందుకు తమవంతు కృషిచేశారని చెప్పొచ్చు. అయితే అవినీతిముందు వారు ఓడిపోయారని చెప్పలేం కానీ విజయం మాత్రం సాధించలేకపోయారు. ఫలితంగా పొగమంచులా విస్తరించి పోయింది. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతున్నది. గతంలో లేదనికాదు. ఇప్పుడది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోటు దొంగలు కూడా దోపిడీకిదోపిడీకి కొంత వ్యవధి ఇస్తుంటారు. కానీ కొందరు అధికారులు ఆ సమయం కూడా ఇవ్వడం లేదు. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒక రకం మూడోమనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సందర్భాలను,వదంతులను, ఆరోపణలను, నిజనిజాలు, వ్యక్తిగత గుణాలు,గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి పటిష్టమైన వ్యూహాలతో వలపన్ని వెలికి తీస్తున్నారు. మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోతే అది సమాజానికి తూట్లు పొడుస్తుంది. ప్రస్తుతం లక్షలాది రూపాయల లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధికశాతం అధికారులు రెవెన్యూ, మున్సిపల్ తదితర ప్రభుత్వ శాఖలు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉండేవే. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిని కానీ, అటు కేంద్ర పరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతోఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకువెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు. వీగిపోతున్న కేసులు ఇందుకు బలంచేకూరుస్తున్నాయి. పట్టుబడిన కేసులు ఏమవుతున్నాయి? న్యాయస్థానంలో రుజువుకాక శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా బయటపడి ఇంట్లో కూర్చొని జీతాలు మొత్తం ఎలా తీసుకోగలుగుతున్నారు? ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది?యేళ్ల తరబడి విచారణలో ఎందుకు జాప్యం జరుగుతున్నది. ఎన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయి? తదితర విషయాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఎసిబికి చిక్కిన కేసుల్లో నుంచి బయటపడడమే కాదు కొందరు దర్జాగా ప్రమోషన్లు పొందుతున్నారు. ఈ దాడులు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయటపడింది. ఇదే అవినీతి విస్తరించడానికి ప్రధాన కారణమవుతున్నది. దీనికి రాజకీయ అవినీతి తోడవుతున్నది. ఉన్నత స్థాయిలో అవినీతిని నియంత్రించకుండా కిందిస్థాయిలో దాడులు చేయడంవల్ల పెద్ద ప్రయోజనాలు కన్పించడంలేదు. గతంలో రాజకీయ అవినీతిని నిరోధించేందుకు వెనుకాడబోమనే సంకేతాలు ఇచ్చేందుకు ఒక ముఖ్యమంత్రి తన క్యాబినెట్‌లోని ఒక మంత్రికే లంచం ఇప్పించి పట్టించి ఇంటికి పంపారు. అప్పట్లో అది సంచలనం సృష్టించింది. ఏది ఏమైనా అవినీతిని నియంత్రించకుండా ఆశించిన మేరకు అభివృద్ధి సాధించడం అసాధ్యం. కానీ అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించివేయడం అంత సులభంకాదు. దానికి ఎంతో ధైర్యం త్రికరణశుద్ధి వీటన్నింటిని మించి రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోగల్గిన గుండె కావాలి. ●

# యుద్ధాలు అన్ని అనర్థాలకు మూలం


కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పిలుపు చాలా వింతగా ఉంది. హింస వద్దు అని చెబుతూనే ఉన్నారు. బాగానే ఉంది. మరి దాదాపు రెండు సంవత్సరాలుగా సాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో ఎందరో సైనికులు, సామాన్య పౌరులు మరణించారు. యుద్ధాన్ని నివారించి ఉంటే నిజంగానే గుటేర్రస్‌ను పలువురు కొనియాడేవారు. ఆ అవకాశం ఆయనకు లేదు. ఇప్పటికే పశ్చిమ ఆసియా నిప్పుల కుంపటిలా ఉంది. గాజాలో దీన పరిస్థితులు పొడుచూపిస్తున్నాయి. ఈ దిశలో ఆయన పిలుపు, గాజాలో జరుగుతున్న మరణకాండ భద్రతా సమితి ముందు ఉంచారు. ఇజ్రాయెల్ దేశం అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌పై దాడులు చేస్తోంది. లెబనాన్‌పై దాడి ఎందుకు? ఇజ్రాయెల్ దాడిని ఖండించాలి. ఇప్పటికే నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలుకోల్పోతున్నారు. ఆర్థిక వ్యవస్థ పతనమైంది. పాలస్తీనా పన్నులు, ఆదాయంలో అధిక వాటా ఇజ్రాయెల్‌కే వస్తోంది. ఫలితంగా పాలస్తీనాలో నిరుద్యోగం, పేదరికం పెరిగింది. అందుకే ఘర్షణాత్మక ధోరణి పెరిగింది. ఇటువంటి ప్రమాదకర పరిస్థితులు నివారించాలి. ఈ స్థితిలో గుటేర్రస్ పిలుపు ఇవ్వడం సహేతుకమే అయినా ఎక్కడాశాంతి లేకపోవడం దురదృష్టకరం. ఐక్యరాజ్యసమితి పుట్టిందే శాంతి కొరకు. విశ్వంలో ఎక్కడా ఏ దేశం కూడా యుద్ధ వాతావరణం సృష్టించకూడదు. కాని అందుకు విరుద్ధంగా జరుగుతోంది. నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోతున్నారు. దాడులు చేయడం ఇజ్రాయెల్ ఆపటం లేదు. మరో వంక ఉక్రెయిన్, రష్యా భీకర పోరాటం సాగిస్తూనే ఉన్నాయి. ఏ దేశంది పై చేయో అర్థం కాని దిశలో ఉంది. ఒక్కోసారి ఉక్రెయిన్‌ది పై చేయి అయితే మరోసారి రష్యాది పైచేయిగా ఉంటోంది. వీరి యుద్ధమే ప్రస్తుత సమస్యగా ఉంటే, తాజాగా ఇజ్రాయెల్ చేసే దాడులు కలవరపెడుతున్నాయి. శాంతి సాధించాలి అన్న గుటేర్రస్ పిలుపు నీటి మూటగానే మిగిలింది. ఇది ఆయనతో తేలే విషయం కాదు. అగ్రరాజ్యం నిబద్ధతతో రంగంలోకి దిగితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ గాజాపై చేసేదాడులు. ఇంకా ప్రపంచంలో అక్కడక్కడ జరిగే అశాంతి సంఘటనలు ఆగుతాయి. అయితే ఇక్కడ దేశాలు మా అంతరంగిక విషయాలపై జోక్యం చేసుకోకూడదు అంటాయి. అందుకే అమెరికా రంగంలోకి దిగకుండా ఐక్యరాజ్యసమితిని రంగంలోకి దింపాలి. సమితి కార్యదర్శి మాట వినని దేశానికి ఏ దేశం మద్దతు పలకకూడదు. ఎటువంటి సహాయ, సహకారం ఇవ్వకూడదు. ఇది కచ్చితంగా చేస్తే దేశాలు దారిలోకి వస్తాయి. ఐక్యరాజ్య సమితి బలహీనంగా ఉన్నందున ఇన్ని ఘోరాలు జరుగుతున్నాయి. కార్యదర్శి మాటకు తిరుగు ఉండకూడదు. శాంతిని నెలకొల్పడమే ఆయన విధి. ఆయన మాటకు విలువ లేకుండా పోతే ఐక్యరాజ్యసమితి ఎందుకు? దానికి కార్యదర్శి ఎందుకు? కార్యదర్శి చెప్పే మాటలు బాగానే ఉంటాయి. కాని ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. విశ్వం అంతా బిక్కు, బిక్కుమనే ఉంటోంది. ఏ దేశం ఎప్పుడు దాడిచేస్తుందో, ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో తెలీదు. ఈదిశలో మనకు ముస్సోలిని మాటలు'అంతర్జాతీయ కులపిచ్చివాడు కనే కల' అనే మాటలు గుర్తుకు వస్తున్నాయి. అంటే ప్రతి దేశం ఇతర దేశాలను ఆక్రమించుకోవాలనే ప్రగాఢ కోరిక ఉంది. ముస్సోలిని మాటలు అక్షరసత్యం. నేడు అదే కనపడుతోంది. అంతా అశాంతే. ఇక ఎక్కడ ప్రశాంతత. ఇది ప్రశ్నగానే మిగిలిపోతుంది. దేశాలు, నాయకులు విజ్ఞతతో ఆలోచించాలి. యుద్ధాలు అన్ని అనార్థలకు మూలం అనే విషయాన్ని గ్రహించాలి. విశ్వశాంతి కొరకు ప్రతి చిన్న,చితక, పెద్ద దేశాలు ముందుకు రావాలి. ఈ దేశాలతో పాటే నాయకులు, దేశ పౌరులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు గళమెత్తితే శాంతి యావత్ ప్రపంచ శాంతిబాటలో పయనిస్తుంది. ఫలితంగా ప్రతిదేశం ప్రతిపౌరుడు సంతోషిస్తాడు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితికి ఎనలేని జవసత్వాలు సమకూరుతాయి. ప్రపంచ శాంతే మనమందరం కోరుకుందాం. ●

# ఆర్థిక, సామాజిక అసమానతలు తొలిగేదెలా?

మేకిరి దామోదర్

భారత ప్రజానీకం ఎవరిని నమ్మాలి. మానవ జీవన ప్రస్థానమంతా నమ్మకం మీదనే ఆధారపడి ఉంటుంది. అది మన కుటుంబవ్యవస్థ,వృత్తి, ఉద్యోగాలు వాణిజ్యం, పరిపాలన,అనుబంధాలు ఏమైనా నమ్మకం మీదనే ఆధారపడి ఉంది. నమ్మకం అమ్మకమైతే పతనమే. మనిషి నమ్మి మోసపోతే కలిగే బాధ అనుభవించే వాడికే తెలుస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పాలకులను నమ్మి ఓటేసి అధికార పీఠాన్ని అప్పగిస్తే?ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మనదేశంలో విలాసవంతమైన జీవితాల్లో నాయకులు, ధనికులు బీజీబీజీగా ఉన్నారు. జీవన భారం భరించలేక కడుపులు మాడ్చుకుంటూ పేదరికం కబంధహస్తాల్లో పేదలు నలిగిపోతున్నారు. వీరికి నిలువ నీడ లేదు. పూట గడవడం లేదు. దేశంలో అప్పులు పెరిగిపోతున్నాయి. ధనవంతుల ఆస్తులూ పెరిగిపోతున్నాయి. మరి ఎక్కడికిపోతుంది దేశ సంపద. స్వాతంత్ర్యం తరువాత ప్రజాపాలనలో దేశ సంపద ఎవరిపాలైందో ప్రభుత్వ గణాంకాలే రూఢీ చేస్తున్నాయి. ప్రజలకు సేవ చేస్తామని పాలనాపగ్గాలు చేపట్టిన వారు దేశంలో నింగి నుండి నేల వరకు అన్నింటి టోకున కార్పొరేట్, పారిశ్రామికులను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరోవైపు వారికి రాయితీలు, పన్నులు మినహాయిపులు,ఇస్తూ,ఆర్థిక ఎదుగుదలకు మనం ఎంచుకున్న పాలకులే తోడ్పడుతున్నారు. ఓటేసిన ప్రజల బాగోగులు విస్మరిస్తున్నారు. అలా దేశంలో గుప్పెడు మంది చేతిలో జాతి సంపద చేరడం అభివృద్ధి అని చెప్పడం ఈ నాయకులకుభావ్యమా! ఇది ఉంటే గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో దేశంలో పేదరికంలో ఎలాంటి మార్పులేదు. అంతేకాదు భారతదేశంలో పేదరికం తగ్గలేదని ప్రపంచ బ్యాంక్ తాజా నివేదిక చెప్పింది. ఇలా కేంద్ర ప్రభుత్వం తను అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా వాస్తవాలను కప్పి పెడుతుంది. అధికారిక సమాచారాన్ని తారుమారు చేస్తుంది. గణాంకాలను రాజకీయ ఆయుధాలుగా, ఓటు బ్యాంకుగా మార్చుకుంటూ ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఒకప్పుడు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టిన జాతీయ గణాంకాల వ్యవస్థ ఇప్పుడు ప్రభుత్వ చర్యల కారణంగా బలహీనపడి, విశ్వసనీయతను కోల్పోతున్నది. ఇలాంటి చర్యల మూలంగా వాస్తవాలు మరుగునపడుతున్నాయి. సర్వేల ఫలితాలు అటకెక్కుతున్నాయి. ఇలా అయితే వాస్తవాలు ప్రజలకు తెలిసేదెలా? ఇప్పుడు మన దేశంలో సాధారణ ఎన్నికలకు చేరువవుతున్న వేళ చివరి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివరినుంచి



పదిరోజుల పాటు జరగ బోతున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల అనంతరం ఏక్షణమైనా ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కావున కేంద్ర ప్రభుత్వం ఇంకొన్ని ఓటు బ్యాంకు కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, నల్లధనం తెస్తామని ఉన్న కరెన్సీని రద్దుచేసి ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ వేదికగా ధనికులకు పక్షపాతం వహిస్తూ దేశాన్ని అప్పుల పాలు చేసింది. బుల్లెట్ ట్రైన్ చూపిస్తూ, రైల్వేలనే అమ్మేసింది. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉద్యోగాలే లేకుండా చేశారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అని విద్యను ప్రభుత్వం ఆధీనంలో లేకుండా అమ్మేస్తూ, అశాస్త్రీ యతను పెంచి పోషించారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, అధిక ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటివాటిపై పన్నులతో పాటు ఆకాశాన్నితాకుతుంటే, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల కారణంగా ప్రజల పరిస్థితి ఇప్పుడు 'మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా' మారింది. కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో పేద,మధ్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు. తాజాగా బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు తీర్పు గుజరాత్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తప్పు పట్టిన తీరు ఇలాంటి పరిస్థితుల నుండి దేశ ప్రజలను దృష్టి మళ్లించడానికి మత రాజకీయాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి రాబోవు ఎన్నికల్లో లబ్ధికోసం ఓటు బ్యాంకు విన్యాసాలకు పూనుకుంటున్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజలకు మత స్వేచ్ఛ ఉంది, కానీ ప్రభుత్వానికి లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటున్న రాజకీయ పార్టీకి, ప్రజల మత విశ్వాసాలకు సాధనంగా మారడాన్ని అనుమతించకూడదని స్పష్టం చేయాలి. ఇక పౌరులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్లిష్ట భావోద్వేగ పరిస్థితులను విచక్షణతో ఆలోచిస్తూ ఎన్నికల్లో ఓటుకోసం వచ్చిన వారిని నిలదీయాలి. సార్వత్రిక ఎన్నికల ముందు ఓటర్లు ప్రభుత్వాన్ని నిలదీసేలా అవగాహన పెంచుకోవాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించారా! ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ఏం చేసింది,చేస్తుంది? ప్రజలకు వైద్యం, ఆరోగ్యం, విద్య అందుబాటులో ఉంచేందుకు ఏం చేస్తుంది? ఇలా ప్రజల జీవన వికాసానికి, అభివృద్ధికి తోడ్పడే అంశాలను పక్కన పెట్టే ద్వంద్వ విధానాలను గురించి ప్రజలు విజ్ఞతతో అర్థం చేసుకోవాలి. పాలకులకు ప్రజల జీవన స్థితిగతులపై కనీస పరిజ్ఞానం ఉండి తీరాలి. ఎందుకంటే వారి జీవితాలను బాగు చేయాలంటే అవగాహన అవసరం. ప్రజలు ఎలా జీవిస్తున్నారు, వారు ఏం పని చేస్తున్నారు. ఎంత ఆర్జిస్తున్నారు. ఆదాయం- సంపదల్లో, సామాజిక లింగ పరమైన అసమానతలు, కనీస సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా?విద్యా నైపుణ్యాలు ఏస్థాయిలో ఉన్నాయి వంటివాటిని ప్రభుత్వం వాస్తవాలు తెలియ జేయకుండా, వీటిపై దృష్టిసారించకుండా రెచ్చగొడుతూ మతాలకు రాజకీయ రంగు పులమడం ఎంతమాత్రం క్షేమం కాదు. ●



# గుర్రపు బగ్గీలో ఇరుదేశాధినేతలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ రోజు జనవరి 26న భారత రిపబ్లిక్ డే వేడుకలు దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ యేడాది భారత గణతంత్ర ఉత్సవాలకు విశిష్ట అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ విచ్చేశారు. కాగా మేక్రాన్ రాష్ట్రపతి భవన్ నుంచి భారత ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ముతో కలిసి ఓ ప్రత్యేక గుర్రపు బగ్గీలో రిపబ్లిక్ డే పరేడ్‌కు వేదికగా నిలిచిన కర్తవ్యపథ్‌కు తరలివచ్చారు. ఆరు గుర్రాలు పూన్చిన ఈ వాహనం వెనుక ఎంతో చరిత్ర ఉంది. సాధారణంగా రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరయ్యే విదేశీ అతిథులను సాయుధ లిమోసిన్ వాహనంలో తీసుకువస్తారు. అయితే సుదీర్ఘ విరామం తర్వాత ఈ గుర్రపు బగ్గీని వినియోగించారు. ఇది బ్రిటిష్ పాలన నాటి వాహనం. అప్పట్లో దీంట్లో వైస్రాయ్ ప్రయాణించేవారు. అతి ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల్లోనే దీన్ని ఉపయోగించేవారు. అయితే స్వాతంత్ర్యం వచ్చాక దేశ విభజన జరగడం తెలిసిందే. భారత్, పాకిస్తాన్ విడిపోయే సమయంలో ఈ విలాసవంతమైన గుర్రపు బగ్గీ ఎవరికి దక్కాలన్న దానిపై పేచీ వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇరు దేశాల అంగీకారంతో టాస్ వేశారు. భారత్ తరపున కల్నల్ ఠాకూర్ గోవింద్ సింగ్, పాకిస్తాన్ తరపున సైన్యాధికారి సహబ్ జాదా యకూబ్ ఖాన్ టాస్‌లో పాల్గొన్నారు. అయితే ఆ నాణెం భారత్‌కు అనుకూలంగా పడడంతో అరుదైన వాహనం భారత్ సొంతమైంది. దీన్ని కొన్నాళ్ల పాటు రాష్ట్రపతి వినియోగించారు. పార్లమెంటులో పదవీ ప్రమాణ స్వీకారం కోసం రాష్ట్రపతి భవన్‌నుంచి పార్లమెంట్‌కు వెళ్లేటప్పుడు ఉపయోగించారు. రిపబ్లిక్ డే ఉత్సవాల ముగింపు కార్యక్రమం బీటింగ్ ద రిట్రీట్ లోనూ ఇది దేశాధ్యక్షుడి వాహనంగా వినుతికెక్కింది. మళ్లీ 2014లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ బీటింగ్ ద రిట్రీట్ కార్యక్రమానికి హాజరవుతూ దీంట్లోనే ప్రయాణించారు.



# గణతంత్ర పేరేడ్‌ను నడిపించిన నారీమణులు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత పరేడ్‌లో నారీ శక్తి వెల్లివిరిసింది. జాతీయ మహిళా శక్తితో పాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబించేలా ఈసారి పరేడ్ ను నిర్వహించారు. చరిత్రలోతొలిసారిగా త్రివిధ దళాలకు చెందిన నారీమణులు.మన సైనిక అమేయశక్తిని చాటా చెప్పారు.దేశభద్రతలో నారీ శక్తిని వీక్షించి భారతీయులు ఉప్పొంగి పోయారు. నాలుగు ఎంఐ-17వి హెలికాప్టర్లు ధ్వజ ఆకృతిలో విన్యాసాలు ప్రదర్శించాయి. ఈ సారి పరేడ్‌లో 90మంది సభ్యుల ఫ్రాన్స్ దళం కూడా పాల్గొంది. ఫ్రెంచ్ దళం ప్రదర్శన సమయంలో రఫేల్ యుద్ధవిమానాలు గగనతలంలో విన్యాసాలు చేశారు.మహిళా అధికారులు దీప్తి, రాణా, ప్రియాంకసేవ్‌దా, ఆయుధ లొకేషన్ గుర్తింపు రాడార్,పినాక రాకెట్ వ్యవస్థలకు నేతృత్వం వహించారు. చరిత్రలో తొలిసారి అందరూ మహిళే సభ్యులుగా ఉన్న త్రివిధ దళాలు పాల్గొన్నాయి. అగ్నివీర్లు కూడా ఉన్నారు. ఆత్మనిర్భర్ నారీశక్తి థీమ్ ఆకట్టుకుంది. ఎయిర్‌ఫోర్స్ మార్చ్‌కి స్క్వాడ్రన్ లీడర్ రశ్మీఠాకూర్, సుమితా,యాదవ్,ప్రతితి అహ్లువాలియా, ఫ్లైట్ లెఫ్టినెంట్ కీర్తి రోహిల్ నేతృత్వం వహించారు. 260 మంది సీఆర్పీఎఫ్,బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ మహిళా సైనికులు 'నారీశక్తి' పేరుతో విన్యాసాలు చేశారు. 300 ఏళ్ల శాపర్స్ రెజిమెంట్ చరిత్రలో పురుషులే ఉన్న బృందానికి ఒక మహిళ నాయకత్వం వహించారు. 31ఏళ్ల మేజర్ దివ్యత్యాగికి ఈ అవకాశం దక్కింది. ఈ ఏడాది ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు అందుకున్న 19 మంది పరేడ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 16శకటాలు పరేడ్‌లో పాల్గొన్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శకటాలున్నాయి. వీటితోపాటు సాయుధ దళ, ఆర్థిక,శాస్త్రసాంకేతిక రంగానికి చెందిన మహిళలు ప్రదర్శించిన 10శకటాలు ఆకట్టుకున్నాయి.



# భారత్ విద్యార్థులకు మేక్రాన్ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత విద్యార్థులకు 2030 నాటికి దాదాపు 30 వేలమంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించారు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునేలా దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 2030 నాటికి దాదాపు 30వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యం పెట్టుకున్నామని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏవిధంగా తోడ్పాటునందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థులకోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా అంతర్జాతీయ తరగతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థ భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించారు. ఫ్రాన్స్‌లో చదివిన పూర్వవిద్యార్థులకు వీసా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. ఫ్రాన్స్‌లో చదివిన భారత విద్యార్థులకు వీసా ప్రక్రియ క్రమబద్ధీకరించబడుతుందని మెక్రాన్ వెల్లడించారు.

భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం మెక్రాన్ ప్రత్యేక విమానంలో జైపూర్ నగరానికి చేరుకున్నారు.జైపూర్ శివారులోని ఆమెర్‌కోటను మెక్రాన్ సందర్శించారు. ప్రధాని మోదీ ఆయనకు రామమందిర నమూనాను కొనుగోలు చేసి బహూకరించారు. నేతలిద్దరు సాహూ చాయ్ వాలా వద్ద మసాలా టీ సేవిస్తూ కబుర్లు చెప్పుకున్నారు. తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు.

# భారత్‌తో ఆటలొద్దు..పశ్చిమ దేశాలకు పుతిన్ హెచ్చరిక

**మాస్కో, జనవరి 26:** భారత్ అనుసరిస్తోన్న విదేశీ విధానంపై ప్రశంసలు కురిపించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలా పాటించడం నేటి ప్రపంచంలో అంతసులభం కాదన్నారు.ఆ దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు బయట ఆటలు ఆడే ప్రయత్నాలకు భవిష్యత్తు ఉండదన్నారు. 'రష్యన్ స్టూడెంట్ డే' సందర్భంగా కాలినింగ్రాడ్ ప్రాంతంలోని యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించిన పుతిన్ ప్రధాని మోడీని మరోసారి ప్రశంసించారు. స్వతంత్ర విదేశీ విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. నేటి ప్రపంచంలో అది అంత తేలికగా కాదు. సుమారు 150 కోట్ల జనాభా కలిగిన భారత్‌కు ఆ హక్కు ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న దేశాల్లో భారత్ ఒకటి. అది కూడా ప్రస్తుత ప్రధాని మోడీ నాయకత్వం వల్లే ఆయన



సామర్థ్యం వల్లనే భారత్ ఇంతటి వేగం పుంజుకుంది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా మోడీ నిర్ణయాలు తీసుకుంటారని ఊహించడం అసాధ్యం. ఈ క్రమంలో భారత్ ఆ దేశ నాయకత్వంపై రష్యా ఆధారపడవచ్చు అని పుతిన్ పేర్కొన్నారు. భారత్‌లో రాజకీయ పలుకుబడి కోసం ఆటలాడవద్దని బయటిశక్తులను హెచ్చరించిన ఆయన అటువంటి ప్రయత్నాలకు భవిష్యత్తు ఉండదన్నారు.భారత్‌కు గొప్ప సంస్కృతి ఉంది. వైవిధ్యంతో పాటు ఎంతో ఆసక్తిగా ఉంటుంది. జాతీయ టీవీ ఛానెళ్లలో భారతీయ సినిమాలను ప్రసారం చేసే అతికొద్ది దేశాలోలన రష్యా ఒకటి . ఇలా మరే దేశం చేస్తుందని అనుకోవడంలేదు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మొదలైన మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని రష్యాతోపాటు ఎన్నో దేశాలు వింటున్నాయి. ఈ ప్రణాళికలన్నింటినీ ఆచరణలోపెట్టేందుకు భారత భాగస్వాములతో కలసి ప్రయత్నిస్తున్నాం. 23 బిలియన్ డాలర్లతో రష్యాకు చెందిన రోజ్ నెఫ్ట్, ఓచమరు శుద్ధి కర్మాగారం కొనుగోలు, గ్యాస్ స్టేషన్లు, పోర్టులు తదిరత రంగాలోలన పెట్టుబడులను ఆయన ప్రస్తావించారు.

# శబరిమల యాత్రికులకు ఉచిత బస్సు

## కేరళకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**తిరువనంతపురం, జనవరి 26:** అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల వచ్చే భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు అనుమతివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో విశ్వహిందూ పరిషత్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేరళ ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. గత యేడాది విహెచ్‌పి ఇటువంటి పిటిషన్‌ను దాఖలు చేయగా కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడుపుతున్న బస్సులు సరిపోవడం లేదని, దీంతో భక్తులు అధిక సమయం నిరీక్షించాల్సి వస్తోందని విహెచ్‌పి వాదిస్తోంది. అందువల్ల ఉచితంగా బస్సులు నడపటానికి అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. విహెచ్‌పి తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వి. చితంబరేష్ భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. నీలక్కల్, పంబా మార్గంలో కాదా? అని ధర్మాసనం



ప్రశ్నించగా ఈ మార్గాన్ని దేవస్వం నిర్వహిస్తోందని, తమ పథకం ఆ మార్గంలో కాదని సీనియర్ న్యాయవాది చెప్పారు. శబరిమల దిగువన ఉన్న పంబ వరకు యాత్రతికులను ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేందుకు ఇప్పటి వరకు అనుమతించాలని తెలిపారు. కొండలమీదుగా మరో 4 కి.మీ. నడుచుకుంటూ అయ్యప్ప సన్నిధానానికి చేరుకోవచ్చు. అయితే కొవిడ్ కారణంగా నీలక్కల్ వద్ద పంబకు 22 కిలోమీటర్ల ముందే ప్రైవేట్ వాహనాల ప్రవేశాన్ని నిలిపివేశారు. నీలక్కల్ నుంచి పంబకు వెళ్లేందుకు యాత్రికులు కెఎస్ ఆర్‌టిసి బస్సులపైనే ఆధారపడాల్సి వస్తోంది. కెఎస్‌ఆర్‌టిసి ఛార్జీలు, పండుగ ఛార్జీలను ఎక్కువగా వసూలు చేస్తోంది. నీలక్కల్‌లోని డిపోలో యాత్రికులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. సుదీర్ఘ నిరీక్షణ కారణంగా ఈ సీజన్‌లో కొండపైకి వెళ్లే మార్గంలో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయింది అని ధర్మాసనానికి వివరించారు. ప్రతిపాదిత ఉచిత సర్వీస్ బస్సు మధ్యలో ఆగదు లేదా పంబ వద్ద పార్కింగ్ ఉండదని చెప్పారు. అయితే దీనికి కేరళ హైకోర్టు అనుమతి నిరాకరించింది. కాంట్రాక్ట్ క్యారేజికి ప్రత్యేక అనుమతి ఇవ్వడం కారిడార్ పరిమితితో స్టేజ్ క్యారేజ్‌తో సమానమని అభిప్రాయపడింది.

# విజయ్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం

## అతి త్వరలో కొత్త పార్టీ ప్రకటన



**చెన్నై, జనవరి 26:** తమిళ నటుడు, ఇళయ దళ పతి విజయ్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ, కొత్త పార్టీకి ఏర్పాటు చేయబోతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఆయన కూడా ఎప్పుడూ నోరు మెదపలేదు. అయితే తాజాగా మరోసారి ఈ అంశం చర్చనీయాం శమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి రంగం సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే త్వరలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చెన్నైలోని పనయూర్‌లో గల కార్యాలయంలో విజయ్ మక్కల్ ఇయక్కం నిర్వాహకులతో విజయ్ సమావేశం నిర్వహించారు. చెన్నై, కోవై, తిరుచ్చి, మధురై సహా అన్ని జిల్లాల నుంచి 150 మంది నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గతానికి భిన్నంగా రాజకీయాలపై చర్చించిన విజయ్ కొత్త పార్టీపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విజయ్ నిర్ణయంతో సభ్యులు రాజకీయ పార్టీ కోసం దరఖాస్తు కూడా చేసుకున్నట్లు తమిళ రాజకీయాల్లో టాక్ వినిపిస్తోంది. మరో నెల రోజుల్లోనే విజయ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలిసింది. ప్రకటన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా? లేకపోతే ఏ పార్టీకైనా మద్దతు ఇవ్వాలా? అన్నది అప్పుడు నిర్ణయిస్తారని టాక్. ప్రస్తుతం ఈ వార్త తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.

# అయోధ్య బాలక్‌రామ్‌కు 45 రోజులపాటు 100 మంది కళాకారులతో 'రాగసేవ'

**లక్నో, జనవరి 26 :** అయోధ్య రామమందిరంలో ఇటీవల బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా నిర్వహించారు.


ఈ క్రమంలోనే ఆల యంలో శ్రీరాముడికి అంకితమిస్తూ 45 రోజు లపాటు భక్తి సంగీత ఉత్సవాన్ని నిర్వహిం చనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. 100 మందికిపైగా కళాకారులు ఈ వేడుకలో పాల్గొని శ్రీరామ రాగ సేవ' అందించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ సంగీత కార్య క్రమం మార్చి 10వరకు కొనసాగుతుం దన్నారు. దేశంలోని వివిధప్రాంతాలు, కళా సంప్రదాయాలకు చెందిన 100 మందికిపైగా ప్రసిద్ధ కళాకారులు రాముడి పాదాల చెంత 'రాగ సేవ' అందిస్తారు' అని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. హేమామాలిని, అనూప్ జలోటా, అనురాధ పొడ్వాల్, మాలిని అవస్థి, సోనాల్ మాన్‌సింగ్, సురేశ్ వాడ్కర్, పద్మా సుబ్రహ్మణ్యం తదితరులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.

# హౌతీలను కట్టడిచేయాల్సిందే ఇరాన్‌ను హెచ్చరించిన చైనా

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎర్రసముద్రంలో నౌకలపై దాడులు జరుగుతోన్న వేళ.. హౌతీలను నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు కొంతకాలంగా నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. ఎర్రసముద్రంలో ఈ దాడుల్ని నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. చైనా ప్రయోజనాలకు ఏ విధంగా నైనా హాని కలిగితే.. ఆ ప్రభావం టెహ్రాన్‌తో ఉన్న వ్యాపార సంబంధాలపై పడుతుంది. అందుకే సమయమనం పాటించాలని హౌతీలకు చెప్పండి అని డ్రాగన్ చెప్పినట్లు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ.. నౌకలపై వరుస దాడులు చోటు చేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌కు వెళ్తే, అక్కడి నుంచి వచ్చే నౌకలు, లేదా ఇజ్రాయెల్‌తో సంబంధమున్న నౌకలను తాము లక్ష్యంగా చేసుకుంటున్నట్లు హౌతీ రెబల్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌కు వస్తున్న ఓ నౌకను హైజాక్ చేయడంతో పాటు భారత్‌లో తయారైన జెట్ ఇంధనాన్ని తీసుకెళ్తోన్న ఆర్డ్‌మోర్ అనే నౌకపైనా దాడికి యత్నించారు.పశ్చిమాసియా, ఐరోపా మధ్య ఉన్న కీలక వాణిజ్య మార్గంలో ఎర్రసముద్రం ఉంది. అంతర్జాతీయ సాగర వాణిజనయంలో 12 శాతం ఈ మార్గం ద్వారానే సాగుతుంది. చమురు, సహజవాయువు, ఆహార ధాన్యాల నుంచి బొమ్మలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల వరకూ అనేకం రవాణా అవుతుంటాయి. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలు తారకస్థాయికి చేరడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఫలితంగా ప్రపంచంలోని అతి పెద్ద షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గాన్ని వీడుతున్నాయి. ఈ సమయంలో చైనానుంచి హెచ్చరిక వచ్చింది. టెహ్రాన్‌తో తమ సంబంధాలు ఎలా ప్రభావితమవుతాయనే దానిపై చైనా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఇరాన్ వర్గాలు తెలిపాయి. దశాబ్ద కాలంగా ఆ దేశానికి డ్రాగన్ అతి పెద్ద భాగస్వామిగా ఉంది. గత ఏడాది ఆ దేశముడి చమురు ఎగుమతుల్లో 90శాతానికి పైగా చూనా కొనుగోలు చేసింది.

# భారత్ జోడో యాత్రలో రాహుల్‌కు డూప్‌ను ఉపయోగిస్తున్నారు

## అసోం సిఎం సంచలన ఆరోపణలు



**దిస్పూర్, జనవరి 26:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఈశాన్య రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అయితే అసోంలో యాత్ర సందర్భంగా అక్కడి బిజెపి ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి మధ్య ఉద్రిక్త పూరిత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీకి డూప్‌ని వినియోగిస్తున్నారన్నారు. రాహుల్ చాలా వరకు తన బస్సులోనే ఉంటాడని కొందరు కాంగ్రెస్ నేతలు నాతో చెప్పారు. మరి యాత్రలో రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఎవరు? అని సిఎం హిమంత బిశ్వశర్మ ప్రశ్నించారు. బస్సులో కూర్చుని రాహుల్, టీ ఇతర చిరుతిండ్లను ఆస్వాదిస్తున్నట్లుంది అని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరానికి చెందిన రాకేశ్ కుశ్వాలా కాస్త రాహుల్ గాంధీని తలపించేలా ఉంటారు. రాకేశ్‌కుశ్వాలా కూడా రాహుల్ చేపట్టిన భారత్ జోడోన్యాయ్ యాత్రలో పాల్గొంటున్నారు. కుశ్వాలా స్పందిస్తూ దేశ ప్రజలు తనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.

# దౌత్యపరమైన వివాదాల్లోనూ 'రిపబ్లిక్‌డే' శుభాకాంక్షలు చెప్పిన కెనడా

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత్ విషంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ నెపథ్యంలో కెనడా భారత్‌కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పింది. రిపబ్లిక్ డే వేడుకుల ఘనంగా జరుగుతున్న వేళ ప్రపంచదేశాలు శుభాకాంక్షలు చెప్తున్నాయి. కెనాడా కూడా విషెస్ చెప్పింది. 'భారత్‌కు గణతంత్ర శుభాకాంక్షలు' అంటూ ఢిల్లీలోని హైకమిషనర్ కార్యాలయం హిందీ, ఇంగ్లీష్‌లో పోస్టు పెట్టింది. ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఎజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణలతో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్‌పేరు చేర్చిన



ట్రూడో ప్రభుత్వం ఈ ఉద్రిక్తలకు మరింత ఆజ్యం పోసింది. అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి మనకు రిపబ్లిక్ డే సందేశాలు అందాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఈ వేడు కలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# ప్రపంచంలోనే తొలిసారి మరణశిక్షకు నెట్రోజన్ గ్యాస్!



**న్యూఢిల్లీ, జనవరి 26:** తొలిసారి స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వినియోగించిన ఓ ఖైదీకి అమెరికాలో మరణశిక్ష అమలు చేశారు.1988లో ఓ మతాధికారి భార్య ఎలిజబెత్ సెనెట్‌ను హత్య చేసిన కేసులో కెన్నెత్ స్మిత్(58)కు దీనిని అమలు చేశారు. మరణశిక్షకు ముందు స్మిత్ మాట్లాడుతూ నేడు అలబామా మానవ్వాన్ని ఒక అడుగు వెనక్కితీసుకెళుతోంది.నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాల్లుఅని పేర్కొన్నారు. తర్వాత అతడికి అధికారులు మాస్కులు బిగించారు. దాని నుంచి నైట్రోజన్ గ్యాస్ పంపించడం మొదలు పెట్టారు. దాదాపు ఏడు నిమిషాల్లో అతడిశిక్ష అమలు పూర్తయిందని అధికారులు వెల్లడించారు. అతడి మరణాన్ని అలబామా గవర్నర్ ధ్రువీకరించారు.వ్యవస్థలో లోపాలను వాడుకుని దాదాపు 30ఏళ్లపాటు తప్పించుకున్నాడు. చివరికి తన నేరానికి బాధ్యత వహించాడు అని వ్యాఖ్యానించారు. డెత్‌పెనాల్టీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రకారం ప్రపంచంలో స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వాడి మరణశిక్ష అట్మోర్‌లోని హోల్మన్ కరెక్షన్ ఫెసిలిటీకి తీసుకెళ్లారు. అలబామాలోని కొల్బెర్ట్ కౌంటీలో ఛార్లెస్ సెనెట్ అనే ఫాస్టర్ భారీగా అప్పులు చేశాడు. ఈ నేథ్యంలో భార్య ఎలిజబెత్ చనిపోతే ఆమె పేరిట బీమా సొమ్ము దక్కించు కోవాలని భావించి చంపేందుకు గ్రెవిలియమ్‌స అనే వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చాడు. 1.000 డాలర్ల చొప్పున సుపారీ ఇచ్చి కెన్నెత్ స్మిత్,జాన్‌ఫ్రాస్ట్ పార్కును పురమాయించాడు. వారు 1988లో మార్చిలో ఎలిజమెత్‌ను హత్య చేశారు. ఈకేసులో పోలీసులు భర్త ఛార్లెస్‌ను అనుమానించి విచా రించారు. దర్యాప్తు అధికారుల బృందం నోటి నుంచి హంతకుల పేర్లు బయటకు వచ్చుసరికి తాను దొరికి పోయినట్లు భావించాడు. విచారణ అనంతర చర్చికి వెళ్లి అక్కడ తనకుటుంబాన్ని కలుసుకున్నారు. నేరం చేసినట్లు వారికి చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎలిజబెత్ మరణించిన ఎనిమిదిరోజు ఈ ఘటన జరిగింది. దంపతుల మృతేదహాలను ఒకే చోట సమాధి చేశారు.గ్రేవిలియమ్స్ జీవితఖైదు విధించగా జైలో మరణించారు. హంతకుల్లో ఒకడైన జాన్‌ప్రాస్ట్‌కు 2010 మరణశిక్ష అమలు చేశారు.

మరో నిందితుడు స్మిత్ మాత్రం తాను దాడిలో పాల్గొనలేదని న్యాయ పోరాటం చేశారు. చివరికి దోషిగా తేలాడు. 2022లో విషపూరిత ఇంజెక్షన్ ఇచ్చి మరణ శిక్షను అమలు చేయాలని కోర్టు నిర్ణయించింది.డెత్ వారెంట్ ముగిసిపోయింది. చివరిక ఎన్నడూ పరీక్షించన మరణశిక్ష విధానాన్ని ప్రయోగించాలని న్యాయమూర్తి సూచించగా తాజాగా అమలు జరిగింది.


# ఐసిజె ఆదేశిస్తే కాల్పుల విరమణకు కట్టుబడతాం : హామాస్

**ది హేగ్, జనవరి 26:** ఐరాస అత్యున్నత న్యాయస్థానం (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్) ఐసిజె ఆదేశిస్తే ఇజ్రాయెల్‌తో యుద్ధంలో కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని హమాస్ గురువారం ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైతం దాన్ని అమలు చేయాలని షరతు విధించింది. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను విడుదల చేస్తే తమ వద్ద బందీలను విడిచిపెడతామని చెప్పింది. గాజాస్ట్రిప్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దిగ్బంధనానికి ముగింపు పలకాలని కోరింది. ఈ భూభాగంలోకి మానవతా సహాయం, పునర్నిర్మాణ సామగ్రిని అనుమతించాలని విన్నవించింది. గాజాలో ఇజ్రాయెల్ మానవ హననానికి (యుద్ధ నేరం) పాల్పడుతోందంటూ దక్షిణాఫ్రికా చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన ఐసిజె శుక్రవారం తీర్పు



వెలువరించనుంది. అయితే ఈ కేసు తేలడానికి యేళ్లు పట్టే అవకాశం ఉన్నందున కనీసం ఇజ్రాయెల్ దాడులను వెంటనే ఆపేలా ఆదేశాలివ్వాలని దక్షిణాఫ్రికా కోరుతోంది. గాజాలో హామాస్‌పై ఇజ్రాయెల్ సైనికచర్య భారీ ప్రాణ నష్టానికి దారి తీస్తోందని, దానిని ఆపేందుకు మధ్యంతర ఉత్తర్వులైనా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఐక్యరాజ్య సమితిని, అంతర్జాతీయ సంస్థలను ఇజ్రాయెల్ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. తాజా మానవ హనన ఫిర్యా దుపై ఆ దేశం ఇప్పటికే తీవ్రంగా స్పందించింది. దక్షిణాఫ్రికా కేసుకు లీగల్ ఫౌండేషన్ లేదని స్పష్టం చేసింది. ఆ దేశం రాజకీయ ఉద్దేశాలతో కేసు వేసిందని పేర్కొంది. ఐసిజె ఆదేశాలకు తాము కట్టుబడి ఉండబోమని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. తమను ఎవరూ ఆపలేరని.. హామాస్‌ను అంత మొందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

# నరక ప్రాయంగా గాజా: డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్!



**జెనీవా,జనవరి 26:** గాజాలో ప్రస్తుత పరిస్థితులను గుర్తుచేసుకుంటూ డబ్ల్యూ హెచ్‌వో డైరెక్టర్ జనరల్‌టెడ్రోస్ అథనామ్ భావోద్వేగానిక గురయ్యారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిపరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ అన్నారు. గాజలో ప్రస్తుతం పరిస్థితులు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలిన డబ్ల్యూలహెచ్ఓ పాలక మండలి సమావేశంలో అన్నారు. ఇథియోపియాకు చెందిన టెడ్రస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను చవిచూశారు. 1998-2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధం సమయంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదాచుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గాజాలోనెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప..యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని నా సొంత అనుభవంతో చెబుతున్నా. అందుకే శాంతియుతంగా రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్క రించుకుందాం. పరిసిథతి ఇలాగే కొనసాగితే గాజలో ఆకలి,వ్యాధులతో మరింత మంది చని పోతారుఅని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహార్ దుయ్య బట్టారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## రిపబ్లిక్ డే వేడుకలలోఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





భీమవరం 26 ప్రభాతవార్త : రిపబ్లిక్ డే వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలుదేశ భక్తిని, జాతీయ భావాన్ని రగిల్చేలా ఆకట్టుకున్నాయి. భారతి విద్యా భవన్ పాఠశాల పాలకొల్లు, బాలుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకు, తిరుమల విద్యా సంస్థ భీమవరం, ఆదిత్య విద్యా సంస్థ భీమవరం, ఏపీ ఆర్ ఎస్ డబ్ల్యూ ఎస్ ఎల్బీచర్ల పాఠశాల నర్సాపురం, పి ఎస్ ఎం బాలికల ఉన్నత పాఠశాల భీమవరం, ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాల భీమవరం నుండి విద్యార్థులు తమ దేశభక్తిని చాటుతూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల తణుకు విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఆదిత్య పాఠశాల భీమవరం తృతీయ బహుమతిని తీసుకున్నారు. లికవాతు ప్రదర్శనలో ఆరుగొలను విద్యార్డులు ఆరుగొలను గురుకుల పాఠశాల విద్యార్థులు స్కాట్లాండ్ బ్యాగ్ పైప్ బ్యాండ్, ఐసిడిఎస్ పాఠశాల భీమవరం విద్యార్థులు ప్రత్యేక అవార్డులను అందుకున్నారు.

## ఏలూరులో ఫిబ్రవరి 1వ తేదీకి వాయిదా పడిన
## సీఎం జగన్ సన్నాహక సభ

ప్రభాతవార్త ఏలూరు : ఈ నెల 30 తేదీన ఏలూరులోని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగాల్సిన ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల వైకాపా సన్నాహక సభ ఫిబ్రవరి ఒకటో తేదీకి మార్పు జరిగినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రకటించారు. వాస్తవానికి 30వ తేదీన ఏలూరు నగరంలోని జాతీయ రహదారిలో గల ఆశ్రమ కళాశాల సమీపంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను వైకాపా నేతలు పూర్తి చేసిన నేపథ్యంలో పలు అనివార్య కారణాలవల్ల జనవరి 30వ తేదీన జరగాల్సిన సీఎం బహిరంగ సభ ఫిబ్రవరి ఒకటో తేదీ మార్పు జరిగినట్లు ఆళ్ల నాని వెల్లడించారు. అందువల్ల ఈ మార్పును గమనించి వైకాపా నేతలు, కార్యకర్తలు ఫిబ్రవరి ఒకటో తేదీన జరిగే సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



నరసాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టార్ వీరవల్లి సురేష్ జండా వందనం చేసి మిఠాయిలు పంచారు. టీవీ రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం

## మద్ది ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా కీసరి సరిత



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం మద్ది ఆలయంలో ఘనంగా జరిగింది. ధరన్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా దండు వెంకటకృష్ణంరాజు, మల్నీడి మోహన్‌కృష్ణ బాబి, మానికల బ్రహ్మానందరావు, నూజివేటి ఏడుకొండలు, పరపతి భాగ్యలక్ష్మి, పాములపర్తి యువరాణి, బల్లే నాగలక్ష్మి, జెట్టి దుర్గమ్మలు నియమింపబడ్డారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చిలుకూరి సత్యనారాయణరెడ్డి , కర్పూరం రవి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారిచే నియమింపబడ్డారు. ధర్మకర్తల మండలి సభ్యులచేత ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షురాలిగా కీసరి సరిత సభ్యులచే ఎన్నుకోబడ్డారని ఆలయ కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, గుర్వాయిగూడెం ఎమ్పీటీసీ కొయ్య రమారెడ్డి, సర్పంచ్ సత్యవేణి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# భారత భాగ్య విధాత...

## జయహే.. జయ జయ జయ జయహే

- ఏలూరు పశ్చిమ జిల్లాల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు
- ఘనంగా నిర్వహించన కలెక్టర్లు
- విద్యాసంస్థల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- శకటాలతో సంబరాలు









ప్రభాతవార్త...ఏలూరు - పశ్చిమ: గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రంగుల జెండా జెండా రెండు జిల్లాల నలుమూలల్లోనూ రివ్వున ఎగిసింది. ఉదయం ఏడు గంటలకే విద్యార్థులు అధికారులు ప్రజా ప్రతినిధులు జండా వందనానికి తరలి వెళ్లారు. ఏలూరు భీమవరం జిల్లా ల లో శకటాలతో సంబరాలు జరిపారు. కలెక్టర్లు ఎస్పీలు ఆర్డీవోలు డీఎస్పీలు తదితర అధికారులు ఈ వేడుకలో పాల్గొని భాగ్యవిధాతలకు జయహే అంటూ వందనం చేశారు.







## మాజీ సైనిక సంఘానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించిన తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లా మాజీ సైనిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాజీ సైనిక ఉద్యోగులతో స్థానిక కోటదిబ్బలోని ఏర్పాటు చేసిన సమావేశంలో గారపాటి చౌదరి మాట్లాడుతూ దేశ రక్షణ ప్రజల సంరక్షణ కోసం తమ జీవితాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికులకు ప్రతి ఒక్కరూ జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. తాను కూడా ఒక విధంగా సైనిక కుటుంబ సభ్యుడినే అని,తన చిన్నతనంలో సైన్యంలో చేరాలని అనుకున్నప్పటికీ పరిస్థితులు అనుకూలించలేదని కానీ తన తమ్ముడు బ్రహ్మానంద చౌదరి ఇండియన్ నేవీలో 15 సంవత్సరాలు దేశానికి సేవ సేవ చేశారని అన్నారు. తమ కుటుంబం ఆర్థికంగా స్థిర పడటానికి తాను బాధ్యత తీసుకోగా దేశానికి సేవ చేసే బాధ్యత తన తమ్ముడు తీసుకున్నారన్నారు. అంకితభావంతో దేశం కోసం దేశభక్తితో సేవలందించిన సైనికులు నెలకొల్పిన మాజీ సైనిక సంఘ సంక్షేమానికి తన వంతుగా ఐదు లక్షల రూపాయలను విరాళంగా ఇస్తానని గారపాటి చౌదరి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గారపాటి రేణుక, ఏలూరు జిల్లా మాజీ సైనిక సంఘం చైర్మన్ జేడబ్ల్యూఓ వాసుకి శర్మ (రిటైర్డ్), ఏలూరు జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షులు ఎస్జిటి బి.సుబ్బారావు (రిటైర్డ్), ఎస్జిటి పి.బింబార్కర రమేష్ (రిటైర్డ్), పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

## దగాకోరు జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపండి
### మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, జనవరి-26, ప్రభాతవార్త: నాలుగున్నర ఏళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన మాట తప్పి అనేక మాయమాటలు చెప్పి ప్రజలను మోస మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డిని సాగనంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ఎస్సీలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ తో పాటు 24 సంక్షేమ పథకాలు రద్దుచేసి దళితులపై అనేక దాడులు చేసి దళిత ద్రోహిగా జగన్ రెడ్డి ముద్ర వేసుకున్నారని విమర్శించారు. బీసీలకు కార్పొరేషన్లు చేసి నిధులు విధులు లేకుండా ఉత్సవ విగ్రహాల నిలబెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవ చేశారు. అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన జగన్మోహన్ రెడ్డి మళ్లీ నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నాడని, నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. రాబోయేది టిడిపి జనసేన ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని, రద్దు చేసిన 27 పథకాలు అమలు చేసే బాధ్యత జనసేన, టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. బ్రాహ్మణ చెరువు లో కొండాలమ్మ గుడి వద్ద



మహిళలు యువకులు జనసైనికులు వీర మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొండలమ్మ అమ్మవారిని, గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం పితాని సత్యనారాయణ బ్రాహ్మణ చెరువులో ప్రజల వద్దకు పితాని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడుగడుగునా మహిళలు యువకులు విజయం మీదేనంటూ భరోసా ఇచ్చారు. మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత మేం తీసుకుంటామంటూ సంఘ నాయకులు పితానితో చెప్పడంతో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తుందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు ప్రస్తుత పాలకులకు తనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారని అధికార డబ్బు మదంతో అధికార పార్టీ ఎన్ని కుయత్తులు ప్రయోగించినప్పటికీ అంతిమ విజయం నాదేనని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరి పండుగ రిపబ్లిక్ డే

నరసాపురం ప్రభాతవార్త : వై యన్. కళాశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, ప్రముఖ వక్త రెడ్డప్ప ధవేజీ మాట్లాడుతూ, ' తాను చిన్ననాటినుండి ఈ గణతంత్ర దినోత్సవాన్ని ఒక పండుగలా చేసుకునేవాళ్ళమని, స్కూల్ రోజుల్లోనే చాలా సంబరాలు చేసేవాడినని, మా పెద్దల ద్వారా స్వాతంత్ర్య మరియు గణతంత్ర వేడుకల ఔనత్యాన్ని తెలుసుకున్నానని, అనేకమంది సమరయోధుల గాధలు వినడమే కాక వారిలో కొందమందితో నాకు పరిచయాలు ఉన్నాయని, నేటికి అప్పటి రోజులను తలచుకుంటే చాలా ఆనందంగా ఉంటుందని, ఎందరో త్యాగధనుల కృషి ఈ రోజున మనం ఈ విధమైన స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, కాబట్టి మనం కూడా మనవంతు కృషిగా దేశాభివృద్ధిలో పాత్ర వహించాలని, ముఖ్యంగా యువత ముందుండాలని, నేడు మన దేశం ప్రపంచ దేశాలకు తలమానికంలా , కొలమానంగా ఉంది అంటే అది మన పెద్దలు పాటించిన సంస్కృతి సంప్రదాయలేనని వాటిని కాపాడుకోవాలని, అదేవిధంగా ఈ కళాశాల నుండి వెళ్ళిన ఎంతోమంది విధ్యార్ధులు ఎన్నో దేశాలలో అభివృద్ధి చెంది ఉన్నారని, దేశ రాజధాని డిల్లీలో జరిగే గణతంత్ర దిన వేడుకలకు నేటి పద్మ విభూషణ్ గ్రహీత, సినీ నటుడు మెగా స్టార్ చిరంజీవి ఆనాడు పాల్గొన్నారని, ఆనాటి నుండి నేటికి మన కళాశాల నుండి ఎవరో ఒకరు ప్రతీ సంవత్సరం హాజరవడం గర్వకారణమని, ఈ కళాశాల విధ్యార్ధి అవడం మన పూర్వ జన్మ సుకృతమని, ఈ కళాశాలను ఇంతగా అభివృద్ధి చేసిన కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాని ' అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా కళాశాల రిఫ్లెక్షన్ ను విడుదల చేశారు. అదేవిధంగా కళాశాల సామాజిక సేవా విభాగం ఆధ్వర్య%శీ% లో స్వయంకృషి సెంటర్ నందు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లను అతిధి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు, జిబి మెంబర్ చేగొండి




సత్యనారాయణ మూర్తి ,కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు, పీజీ డైరెక్టర్ డా. నిమ్మల చింతారావు, డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, పీజీ ఇంచార్జ్ డైరెక్టర్ డా. ఆర్. పార్ధసారధి, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్, ఘంటసాల సూర్యనారాయణ, అధ్యాపకులు మరియు విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు

## పాలనపై జగన్ కే నమ్మకం లేదు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : 30 ఏళ్ళు నేనే ముఖ్యమంత్రి అన్నావు. ఇప్పుడు దిగిపోతానని సిద్ధంగా ఉన్నాను అంటున్నావు నీ పాలనపై నీకే నమ్మకం లేదు జగన్మోహన్‌రెడ్డి అంటూ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్రశేషు విమర్శించారు. జంగారెడ్డిగూడెం మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగున్నరేళ్ళ కాలంలో జగన్ పరిపాలన లోపభూయిష్టంగా ఉందని, రాష్ట్రాన్ని దోచుకున్నారని, అవినీతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఆరోపించారు. ఈసమావేశం చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండల ప్రెసిడెంట్ సాయిల సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ప్రజా దీవెన యాత్రలో పాల్గొన్న నటుడు ఆర్ . నారాయణమూర్తి . అత్తిలి - జనవరి 26( ప్రభాత వార్త ):

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో జ్యోతిర్మయికి అభినందనలు



గణపవరం ప్రభాతవార్త జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా ఉత్తమ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంపికైన గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అవార్డు గ్రహీత జి ఏ కే ఎన్ వి జ్యోతిర్మయికి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్థవరం రాము), జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి, గణపవరం సర్పంచ్ మూరా అలంకారం భాస్కర్ రావు, సరిపల్లి సర్పంచ్ చనుమూరి లక్ష్మీ భవాని శివప్రసాద్, పిఓపిఆర్డి పంచాయతీ విస్తరణ అధికారి పల్లి వెంకట సత్యనారాయణ, ఆర్డబ్ల్యుఎస్ జేఈ హరినాథ్ రాజు, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, గణపవరం గ్రామపంచాయతీ కార్యదర్శి (గ్రేడ్ 1) దార్ల శివరాం ప్రసాద్, సరిపల్లె కార్యదర్శి దైబాల రామాంజనేయులు, పిప్పర కార్యదర్శి జి బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ నందు గణతంత్ర వేడుకలు

చింతలపూడి ప్రభాతవార్త జనవరి 26: వేడుకలు మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ జానకి రెడ్డి ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా మార్కెట్ యార్డ్ సెక్రటరీ జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం జానకి రెడ్డి మాట్లాడుతూ 75వ గణతంత్ర శుభాకాంక్షలు చెప్పారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ డాక్టర్ రాంబాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఈ రిపబ్లిక్ డే మరియు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించిన వ్యత్యాసాన్ని గురించి తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు నెంబర్లు ఆఫీస్ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## కే గోకవరంలో ట్యాబులు పంపిణీ

లింగపాలెం ప్రభాతవార్త జనవరి 26: లింగపాలెం మండలం గోకవరంగ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ట్యాబులను విద్యార్థులకు అందజేస్తున్న జడ్పిటిసి వడ్లని హరినాధ రాజు మండలపు పెద్దచంటియ్య చిన్న చంటియ్య నరసింహారావు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు





వివాహ కమిటీ చైర్మన్గా సర్వేశ్వరరావు
ఈరోజు గుంటూరులో జరిగిన రాష్ట్ర
ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ
ప్రమాణస్వీకారంలో రాష్ట్ర ఆర్యవైశ్య
మహాసభ వివాహకమిటీ చైర్మన్ గా
ప్రమాణ స్వీకారం చేసిన నరసాపురం
పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు
సమయమంతుల సర్వే శ్వరరావు.
నరసాపురం ప్రభాతవార్త

## హెడ్ కానిస్టేబుల్ రమేష్ కు ప్రతిష్టాకరమైన డిజిపి అవార్డు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసి కోవిడ్ టైములో తన వంతు ప్రజలకు సేవలందించిన రమేష్ బదిలీపై దెందులూరు హెడ్ కానిస్టేబుల్ గా చేస్తున్న బసవ రమేష్ కు పోలీస్ శాఖలో ప్రతిష్టాకరమైన డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు లభించింది భీమడోలు సీరియల్ మర్డర్స్ కేసుల్లో అందించిన సేవలకు ఉన్నతాధికారుల సిఫారసు మేరకు హెడ్ కానిస్టేబుల్ బసవ రమేష్ కు ఈ అవార్డు లభించడం పట్ల ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎస్పీ మేరీ ప్రశాంతి ఈ అవార్డును రమేష్ కు అందజేశారు.

# గణతంత్ర వేళ తప్పిన ముప్పు

# ఊపిరి తీసుకున్న పేరెంట్స్

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు లో ఒక ప్రముఖ విద్యా సంస్థకు చెందిన బస్సు ప్రమాదానికి గురైంది. గణతంత్ర వేళ చక్కగా ముస్తాబు తీసుకుని ఎంతో ఆనందంగా బయలుదేరిన విద్యార్థులకు గోర ప్రమాదం నుండి ముప్పు తప్పింది. నరసాపురం పాలకొల్లు రోడ్డులో స్వామి అయ్యప్ప గుడి వద్ద భారీ హొర్డింగ్ను ఢీకొని బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో ఉన్న 30 మంది విద్యార్థులను ఈ రోడ్డున వెళుతున్న వారు రక్షించారు. దీంతో చిన్నారులకు పెద్ద ముప్పు తప్పింది. విషయం తెలుసుకొని తల్లిదండ్రులు ప్రాణ అరచేత్తో పట్టుకుని హడావిడిగా బయలుదేరి వచ్చారు. తమ పిల్లలు క్షేమమే అని తెలిసి ఊపిరి తీసుకుని దేవుడికి వేయి దండాలు పెట్టారు. పాలకొల్లులో తరచుగా స్కూల్ బస్సులు ప్రమాదానికి గురవుతున్న విషయం తెలిసిందే.

## ప్రజా దీవెన యాత్రలో పాల్గొన్న నటుడు ఆర్ . నారాయణమూర్తి .

అత్తిలి – జనవరి 26( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం గోటేరు గ్రామంలో ప్రజా దీవెన యాత్రలో పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో పాటు పాదయాత్రలో ప్రముఖ విప్లవ సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి పాల్గొన్నారు. కారుమూరి పై అభిమానంతో వచ్చి పాదయాత్రలో పాల్గొన్నానని ఆర్. నారాయణమూర్తి మీడియా కు వివరించారు . సినిమా ఇండస్ట్రీ వాళ్లకు ఎంతో మందికి ఆర్థికంగా ఆదుకున్న మహనీయుడు కారుమూరి అని అన్నారు. భారతదేశంలోనే ఎడ్యుకేషన్ విద్యావ్యవస్థలో నెంబర్వన్ స్థానానికి తీసుకువచ్చిన జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ పిల్లల భవిష్యత్తు మారనున్నదని చెప్పారు. తాను ఏ పార్టీ కి చెందిన వాడిని కానని కానీ ఓటెనే ఆయుధంతో మంచేదో చేదు ఏదో మీకు తెలుసు



అని అది ఓటుతో మంచినీ న్యాయాన్ని గెలిపించండని గోటేరు గ్రామ సభలో ప్రజలనుదేశించి ఆర్.నారాయణమూర్తి మాట్లాడారు.



నిడమర్రు మండలం భువనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామ సర్పంచులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు నిడమర్రు ప్రభాతవార్త :

## జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలం నారాయణపురం జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ పచ్చుమట్ల ధర్మరాజు ఆయన మాట్లాడుతూ యావత్ ప్రపంచానికే ఆదర్శవంతమైనది మన భారత రాజ్యాంగం యావత్ ప్రపంచానికి ఆదర్శవంతమైన దేశమని అన్నారు గణతంత్ర దినోత్సవం సంధర్భంగా అమరవీరుల ఫోటోలకు పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. ధర్మరాజు భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమల్లోకి వచ్చింది అప్పటినుండి మనమందరం ఈ రోజున గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని అన్నారు. 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుండి మన దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు భారతదేశానికి స్వతంత్ర రాజ్యాంగం లేదు తర్వాత చాలా చర్చలు తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసిందిఈ కమిటీభారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఈ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారుఎందరో మహనుభావులు దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలను చేశారని కొనియాడరు . రాజ్యాంగం వల్ల దేశాన్ని సరైన దిశగాతీసుకెళ్లడానికి రాజకీయ నాయకులు గా తమ ప్రతినిధులుగా ఎన్నుకునే హక్కు ప్రజలకు మాత్రమే ఉంది. ఈ హక్కు రాజ్యాంగం వల్ల మనకు కల్పించబడింది. ఈ ఏడాది 75 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మనకు కల్పించిన హక్కులను మన కర్తవ్యాలను రాబోయే తరాలకు భవిష్యత్తును సృష్టిస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలిసామాజిక సమస్యలపై ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేస్తే పరిష్కారం అవుతాయి అని తెలిపారుఈ కార్యక్రమంలో తానేటి జోగేశ్వరావు ఇల్లిందల సురేష్ తాడిశెట్టి శివ ప్రసాద్ లంక రాంబాబు వెజ్జు బాబు నాయుడు గారు ముత్యాల కాశీ బొబ్బిలి నాగ సాయి వినాయక్ పి.చిరంజీవి ముదునూరి ప్రసాద్ జనసైనికులు పాల్గొన్నారు.

## తుమ్..ముజే సలాం...



నరసాపురం కోర్టుల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ శ్రీమతి పి.విజయ దుర్గ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి వరలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **నరసాపురం ప్రభాతవార్త**

## ఘనంగా గణతంత్ర వేడుకలు



ఆగిరిపల్లి జనవరి 26 ప్రభాతవార్త :మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎన్ ఉదయభాస్కర్ పతాకఆవిష్కరణచేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ఎన్ చంటిబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎం డి ఓ పి శంకర్రావు, హొమియో వైద్యాలలో డాక్టర్ రజిత జిల్లా పరిషత్ స్కూల్లో హెచ్ఎం పుష్పలత, మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాల్లో రిపబ్లిక్ డే సందర్భంగా జండా ఎగరవేసి మిఠాయిలు పంచారు. మెగా గ్యాసువారు మాక్ డ్రైవ్ నిర్వహించారు. న్యాచురల్ గ్యాస్ పై అవగాహన కోసం మెగా గ్యాస్ టీం మొత్తం మాక్ డ్రైవ్ లోపాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రసాద్.



ఆగిరిపల్లి జనవరి 26 ప్రభాత వార్త :ఆగిరిపల్లి పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బొ ల్లినేని ప్రసాద్ కు పంచాయతీ రాజ్ విభాగం నుంచి జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ అధికారిగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా శుక్రవారం పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసాద్ ను అభినందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చాట్రాయి, జనవరి 26, ప్రభాతవార్త : 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాట్రాయ్ మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ దుర్గాప్రసాద్ జెండా ఆవిష్కరణ చేసి మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశ్ రెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను పణంగా పెట్టారని వారి త్యాగ ఫలితమే నేడు ప్రజలందరూ స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతున్నారని చెప్పారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దశ దిశ చూపించారని చెప్పారు. ఇటువంటి సందర్భాలలో మహనీయులను గుర్తు చేసుకునే వారికి నివాళులర్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ లో సర్పంచి దామెర ఉష జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చాట్రాయి హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులతో పాటు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఉత్తమ హాజరు పొందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి కణమతిరెడ్డి ముత్తారెడ్డి కుమారులు కణమతిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డిలు 35 వేల రూపాయలు నగదు బహుమతి దాతృత్వంతో ఇవ్వగా సర్పంచి దామెర ఉష చేతుల మీదగా అందజేశారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో ఎస్సై స్వామి జండా ఆవిష్కరణ చేశారు. చాట్రాయి భారతీయ స్టేట్ బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ ఉయ్యూరు ప్రసాద్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. పోలవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జెండా ఆవిష్కరణ చేయగా పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకా నిర్మల, చిన్నంపేట సహకార సంఘం అధ్యక్షులు పర్సా చెన్నారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా సీనియర్ బిజెపి నాయకులు కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కనమతరెడ్డి ముత్తారెడ్డి ఆవిష్కరించగా మండల ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డిపల్లి చెన్నారావు, ఓబీసీ మోర్చా నాయకులు ఆదిమూలం నాగమోహన శర్మ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యాలయం సరికొత్త రూపు దిద్దుకుంది

### - దేశి రెడ్డి రాఘవరెడ్డి ప్రశంస

చాట్రాయి, జనవరి 26, ప్రభాతవార్త : చాట్రాయి మండల విద్యాశాఖ కార్యాలయం సరికొత్త రూపుదిద్దుకోవడం ఆనందదాయకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సుందర వదనంగా ముస్తాబైన ఎంఈఓ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు దాతలుగా మారి కార్యాలయానికి సరికొత్త రూపు తీసుకురావటం అభినందనీయమన్నారు. తమకు ఉపయోగపడే కార్యాలయం రూపురేఖలు మార్చేందుకు నడుం బిగించడం మంచి పరిణామం అని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. కార్యాలయం మరమ్మతులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాకపోయినా ఉపాధ్యాయులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించటం ఆనందదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దుర్గాప్రసాద్ మండలంలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్గా గజపతిరావు

చాట్రాయి, జనవరి 26, ప్రభాతవార్త : చాట్రాయి పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్ గజపతిరావుకు ఉత్తమ పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయనకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మరియు ఎస్పీ మేరీ ప్రశాంతి సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వివాద రహితుడైన గజపతిరావు నీతి నిజాయితీకి మారుపేరుగా విధులు నిర్వహిస్తున్నారు అనటం లో అతిశయోక్తి లేదు. స్టేషన్ కు ఎవరు వచ్చినా మర్యాదగా పలకరించటంతో పాటు అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయాలని ఆలోచనతో పనిచేస్తారని పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా చాట్రాయి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఏఎస్ఐ జగపతిరావుకు ఉత్తమ పురస్కారం వచ్చిందనే విషయంపై పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా



ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులకు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ ఉత్తమ పురస్కారంతో తనకు మరింత బాధ్యత పెరుగుతుందని ఇది నిర్వహణలో సాయి శక్తుల పనిచేసే ఉన్నతాధికారుల మనలను పొందుతానని ఈ సందర్భంగా ఎస్పీ మేరీ ప్రశాంతి, డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, సీఐబాల సురేష్ బాబు, ఎస్సై స్వామి మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

## ఊరు వాడ రిపబ్లిక్ డే ఆనంద హేల




నరసాపురంలో రిపబ్లిక్ డే సందర్భంగా పలు కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్ర బ్లైండ్ స్కూల్లో శిరిగినీడి రాజ్యలక్ష్మి స్వరాజ్య రామ వద్ద కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు. రామరాజు మహిళా కళాశాలలో నూలి శ్రీనివాస్ జనసేన కార్యాలయంలో జనసేన నాయకర్ పాల్గొన్నారు. నరసాపురం ప్రభాతవార్త





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అత్తిలి – జనవరి 26( ప్రభాత వార్త ) అత్తిలి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ ఎండి అమీ లు జమా , తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఏవి రామాంజనేయులు , పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ మాస్టర్ సిహెచ్ .వి సుబ్బారావు జెండా ఎగురవేశారు. .అత్తిలి పోస్ట్ ఆఫీస్ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామశర్మ , టి. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.అత్తిలి డిగ్రీ కళాశాల వద్ద గణతంత్ర దినోత్సవాలు కళాశాల కళాశాల డి వి రమణ మూర్తి అధ్యక్షతన జరిగాయి. కళాశాల పాలక వర్గ అధ్యక్షుడు దాసం గోవిందరావు బాబ్జీ డిగ్రీ కళాశాల



ప్రిన్సిపల్ పి . శ్రీరామశర్మ తదితరులు పాల్గొన్నారు .

## టీడీపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



అత్తిలి – జనవరి 26( ప్రభాత వార్త ):తణుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీన ఆమోదించిన తర్వాత ఇప్పటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని ఈ 75 సంవత్సరాలు కూడా భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఒక రాజ్యాంగ బద్ధమైనటువంటి దేశంగా ప్రపంచ దేశాల్లో అన్నిటికన్నా అత్యుత్తమ స్థానాన్ని సంపాదించుకుందనటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావలిసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నందూరి రామానుజం, న్యాయవాదులు ప్రసాద్, తాటిపర్తి కోటేశ్వరరావు, తణుకు పట్టణ కోశాధికారి గమన రామచంద్రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి తామర రమణమ్మ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతి రావు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టావిల్లి నాగరాజు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసహెబ్, మట్టా వెంకట్ మళ్లీన రాధాకృష్ణ,జిల్లాఅధ్యక్షులు గండి రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జె. సి ఎస్.రామ్ సుందర్ రెడ్డి

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త : శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించి, పూజ్యబాపూజీ, డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా జాయింట్ కలెక్టరు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీసు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎందరో త్యాగాలను చేశారని, వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారుమూల పల్లెల సైతం నిరుపేదలందరకు అందించి నప్పుడే, త్యాగ వీరులకు ఘన నివాళులు అర్పించిన వారతామని ఆయన అన్నారు. ఇది ఎన్నికల సంవత్సరం అని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో సాధారణ ఎన్నికలు పూర్తి చేయుటకు సంసిద్ధులు కావాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పారావు, ఎలక్షన్స్ సూపర్డెంటు వై దుర్గా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి అధ్యక్షుడు పాతపాటి మురళీ రామరాజుకు కలెక్టర్ ప్రశంస

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త :రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి అధ్యక్షుడు , పశ్చిమ గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ పాతపాటి మురళీ రామరాజు కు రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డు అందుకున్నారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రిపబ్లిక్ డే ఉత్స వాల్లో కలెక్టర్ పి ప్రశాంతి చేతులమీదుగాప్రశంస పత్రం అందుకున్నారు. రైతు సమస్యలపై నిరంతరం స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళుతూ.. వాటి పరిష్కారాన్ని కృషి చేస్తున్న మురళీ రామరాజును గత ఏడాది జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా కూడా కలెక్టర్ నియమించారు.



## బ్రహ్మాజీరావుకు ఉత్తమ అవార్డు అందజేసిన కలెక్టర్ కె. మాధవి లత

నిడదవోలు జనవరి 26 (ప్రభాతవార్త): గణతంత్ర దినోత్సవం సందర్భముగా ఇరిగేషన్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను చిక్కాల బ్రహ్మాజీరావుకు ఉత్తమ అవార్డులు అందజేసిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె. మాధవి లత. బొబ్బర్లంక హెడ్ లాక్ సూపరిండిండెంటు చిక్కాల బ్రహ్మాజీరావు . గతంలో రెండుసార్లు ఉమ్మడి పశ్చిమగోదావర జిల్లా లో కాకరపర్రు హెడ్ లాక్ సూపరింటెండెంటు గాఉత్తమ సేవలందించినందుకు జిల్లా కలెక్టరు నుండి అవార్డులు అందుకున్న బ్రహ్మాజీరావు. పలువురు సహచర ఉద్యోగులు మిత్రులు అభినందనలు తెలిపారు.



## ఓటమిని ముందే తెలుసుకున్న జగన్ - తోట సీతారామలక్ష్మి.

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ఆగ్రహానికి గురైన ముఖ్యమంత్రి జగన్ తన ఓటమి ముందే తెలుసుకున్నారని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆరోపించారు. భీమవరం టిడిపి కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశంలో సీతారామలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ నా వెంట్రుక ఎవరూ పీకలేరని 175 స్థానాలు తనకే సొంతమవుతాయని అధికార మదంతో రెచ్చిపోయిన జగన్ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అపజయం తప్పదని తిరుపతిలో విలేఖరి సమావేశంలో తాను ఓడిపోయిన హ్యాపీగా ఉంటానని మాట్లాడేరని గుర్తు చేశారు.గత ఐదేళ్లగా తన పాలనలో 4 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రజా వనరుల్ని లూటీ చేసి అరాచక హత్య రాజకీయాలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులలో ముంచి విద్య వైద్య వ్యాపార



రంగాలను దివాలా తీయించి సామాన్యులపై పన్నులు విధించి అధిక భారం మోపారని విమర్శించారు.జగన్ గద్దె దిగటం ఖాయమని రానున్నది చంద్రబాబు ముఖ్యమంత్రిగా తెదేపా జనసేన ప్రభుత్వంమని తెలిపారు.

## బంధకట్టు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో

### 75 వ గణతంత్ర దినోత్సవం మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 26 : కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుసుమ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గణతంత్ర దినోత్సవ సందర్భంగా గోదావరి డెల్టా సిస్టం ఇంజనీర్ బి.ఇ .రేవు సతీష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అనేకమందికి బడుగు బలహీన వర్గాలు వారు ఈ రోజున ఉద్యోగాలలోనూ రాజకీయాలలోనూ స్థానం కలుగుతుందని అంబేద్కర్ ఆశయ సాధనలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆయన తెలిపారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన 75వ గణతంత్ర వేడుకల లో డి ఈ రవీంద్రబాబు చేతుల మీదగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సిహెచ్ భాస్కరరావు,ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కె.శ్రీనివాసరావు,



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలకపాటి దేవ ప్రకాష్, ఏ పి ఎన్ జి ఓస్ అసోసియేషన్ జేఏసీ ఉమ్మడి జిల్లాల చైర్మన్ చోడ గిరి శ్రీనివాసరావు, డి ఈ రాంబాబు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉద్యోగులకు రిపబ్లిక్ డే ప్రశంసా పత్రాలు

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త శుక్రవారం జిల్లా కలెక్టరేటు మైదానంలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా యస్ పి యు.రవి ప్రకాష్ , జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి చేతులు మీదుగా ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందులకు గాను జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు ఫోటోగ్రాఫర్ పి.యోగ రత్నాకర్. ఆఫీసు సబార్డినేటు జె రాజేష్ బాబులు ప్రశంశా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ టీ.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## మొడియం సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం వద్ద అన్న సమారాధన కార్యక్రమం

కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 26 :అన్ని దానముల కన్నా గొప్పది అన్నదానం అని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మొడియం సూర్యచంద్రరావు అన్నారు ఈ సందర్భంగా కొయ్యలగూడెం నుండి జంగారెడ్డిగూడెం రోడ్డు వైపు నా గ్రామ శివారు వద్ద ఉన్న రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న కల్ప వృక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు సూర్యచంద్రరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున వృద్ధులకు తానే స్వయంగా అన్నం వడ్డించడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు ఇసేవా కార్యక్రమా లో వృద్ధులతో మాట్లాడుతూ వారి యొక్క బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఆశ్రమంలో ఏ అవసరం ఉన్న తనను సంప్రదించమని ఆశ్రమానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీలో జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నానని, పోలవరం నియోజకవర్గ శాసనసభ సీటుకు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని అధినేత నారా చంద్రబాబు నాయుడు ను, లోకేష్ ను కలవడం జరిగిందని, అధిష్టానం అవకాశం ఇస్తే శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గ ప్రజలకు మంచి పరిపాలన అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆశ్రమం వృద్ధులు ఆయనకు దీవెనలను తెలిపారు. ఆయన చేస్తున్న పలు సేవలను పలువురు నెమరు వేసుకుంటూ సూర్యచంద్రరావును అభినందించారు.



## వైసీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త : 75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా ముందుకు సాగుతున్నారని వెల్లడించారు తనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



భీమవరం జనవరి 26 ప్రభాతవార్త : దంతులూరి నారాయణరాజు కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కళాశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని పాలకవర్గ అధ్యక్షులు శ్రీ గోకరాజు వెంకట నరసింహ రాజు గారు ఆవిష్కరించి యన్.సి.సి. కేడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఎంతో మంది మహావీరులు కుల మత రహితంగా ఆర్ధిక అసమానతలను పక్కకు పెట్టి తెల్లదొరలను తరిమికొట్టేందుకు స్వతంత్ర పోరాటంలో అసువులు భాసారన్నారు. ఆ మహా వీరుల జీవిత గాదలను ఆదర్శంగా తీసుకొని నేటి పౌరులు స్వాతంత్ర్య ఫలాలను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నా రు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



ఉండి. జనవరి26. ప్రభాతవార్త.:గ్రామ, గ్రామాన, వాడవాడల, ప్రభుత్వ, ప్రైవేటు, వ్యాపార, వాణిజ్య, సముదాయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పక్షాల పార్టీ కార్యాలయాల్లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలకు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వేటుకు వెంకట శివరామరాజు జాతీయ జెండాను ఎగరవేశారు, ఉండి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో జనసేన టిడిపి శ్రేణులు జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, వివిధ పాఠశాలలు, గ్రామ సచివాలయాల లో జాతీయ జెండా ఎగరవేసి పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, పంపిణీ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివరామరాజు, నాగరాజు, రామరాజు, నరసింహరాజు, మాట్లాడుతూ స్వతంత్రం కోసం పాటుపడిన ఎందరో త్యాగమూర్తులు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు జాతీయ సమైక్యతకు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటుంది - నారా భువనేశ్వరి



నిడదవోలు జనవరి 26 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన తెలుగుదేశం పార్టీ కుటుంబాలను ఆదుకోవడానికి నిడదవోలు నియోజకవర్గం విచ్చేసిన ఆమె సుడిగాలి పర్యటన జరిపి నిడదవోలు మండలంలోని తిమ్మరాజుపాలెం కలవచర్ల పందలపర్రు గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసాని అందజేశారు. కలవచర్ల గ్రామానికి చెందిన మన్యం శ్రీనివాస్ పందలపర్రు గ్రామానికి చెందిన బోగిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ (బురయ్యా) తిమ్మా రాజుపాలెం గ్రామానికి చెందిన కుసుమే వెంకటలక్ష్మి ఈ 3 కుటుంబలను నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు తో కలిసి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఒక్కొక్క కుటుంబానికి రూ. 3 లక్షల చప్పున ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## ఆర్టీసీ లో రిపబ్లిక్ డే వేడుకలు

భీమవరం జనవరి 26 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయం నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా రవాణా అధికారి అడ్డగడ వీరయ్య చౌదరి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం అమరులైన మహనీయుల సేవలను కొనియాడారు. అనంతరం జిల్లాలోని నాలుగు డిపోలకు సంబంధించిన ఉద్యోగులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా పర్సనల్ ఆఫీసర్ ఎల్ గీతావాణి భీమవరం డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, జిల్లా ఎకౌంట్స్ ఆఫీసర్ ఎస్ వి రావు, షెడ్యూల్ సెల్ ఇంచార్జ్ ఆర్ బాలసుబ్రమణ్యం,



సెక్యూరిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఏ. సాంబశివరావు, కార్యాలయ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది మరియు డిపోల నుంచి విచ్చేసిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత టిడిపిదే

జీలుగుమిల్లి, జనవరి-26, ప్రభాతవార్త: బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పి అంకంపాలెం లో జయహో బీసీ సదస్సు స్థానిక ఎంపీటీసీ, బీసీ నాయకులు నాలి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బొరగం మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను అన్ని విధాల మోసం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దిగడం ఖాయం అన్నారు. కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు సముచిత స్థానం కల్పించి అక్కున




చేర్చుకుంటామని అన్నారు. ఈ సదస్సులో గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం వెంకటేశ్వరరావు, దాసరి శ్యామ్ సుందర్ శేషు, బీసీ నాయకుల కొండపల్లి రవి, మండల మాజీ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం, మండల టిడిపి అధ్యక్షులు సుంకవల్లి సాయి, పారేపల్లి రామారావు, తోట బాలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా శకుంతలమ్మ జన్మదిన వేడుకలు

జీలుగుమిల్లి, జనవరి 25 ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లికు చెందిన సీనియర్ నాయకులు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మాతృమూర్తి కీ.శే గడ్డమణుగు శకుంతలమ్మ 86 పుట్టినరోజు అశ్వారావుపేట అమ్మ సేవాసదనం వృద్ధాశ్రమంలో నిడారంబరంగా గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా పోలవరం జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు పాల్గొని వృద్ధులకు కొత్త బట్టలు, పళ్ళు, ఆశ్రమానికి నగదు సాయం అందజేసారు. ఈ సందర్భంగా చిర్రి మాట్లాడుతూ జి ఎస్ ఎన్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కష్టాల్లో ఉన్న వారు గుమ్మం ముందుకు వస్తే వారి కష్టాన్ని తీర్చే మనసున్న మనిషి గడ్డమణుగు రవికుమార్ అని కొనియాడారు. రవికుమార్



మాతృమూర్తి శకుంతలమ్మ జన్మదిన వేడుకలు వృద్ధులతో, అనాధల మధ్య చేసుకోవడం హర్షనీయం అని బాలరాజు అన్నారు. వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సేవాసదనం వృద్ధాశ్రమం యాజమాన్యానికి ప్రత్యేక బాలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి : మేయర్ నూర్జహాన్ పిలుపు

ప్రభాతవార్త-ఏలూరు :మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని వారు చూపించిన మార్గంలో పయనించాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో పాటు కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ జెండాను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ మన సొంత రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకున్న ఈ రోజు అందరికీ పండుగ అన్నారు. ఎందరో త్యాగమూర్తుల పోరాటం ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. మహాత్మా గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారం చేశారని చెప్పారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శాసనసభ్యులు ఆళ్ల నాని కృషితో నాలుగు సంవత్సరాల 8 నెలల కాలంలో కార్పొరేషన్ పరిధిలో రూ.1000 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని, 31 వేల మందికి ఇళ్లను



నిర్మించి ఇస్తున్నామన్నారు. అదే విధంగా రూ.562 కోట్ల రూపాయలతో నగరంలో అభివృద్ధి పనులు చేశామని, నగరంలోని 80 వేల కుటుంబాలకు రూ.508 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా అందించామన్నారు. అనంతరం నగరపాలక సంస్థలో విశిష్ట సేవలు అందించిన 30 మంది అధికారులు, సిబ్బంది, కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కార్పొరేటర్లు విజయనిర్మల, తంగెళ్ళ రాము, మునగాల కేదారేశ్వరి, అద్దంకి హరిబాబు, గునుపూడి శ్రీనివాసరావు, కలవకొల్లు సాంబ, సబ్బన శ్రీనివాస్, అదనపు కమీషనర్ సిహెచ్.బాపిరాజు, డిప్యూటీ కమిషనర్ రాధా, కార్పొరేషన్ ఇన్చార్జి మేనేజర్, పిఓ కృష్ణమూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, ఎంఈ భాస్కరరావు, ఏసిపి చలపతిరావు, అన్ని సెక్షన్ల అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

ఆచంట(పోడూరు), జనవరి-26, ప్రభాతవార్త: గ్రామీణ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పోటీ పరీక్షలకు సిద్ధపడితే విజయం త్వరగా సిద్ధిస్తుందని అఛీవర్స్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కె .మనోజ్ కుమార్ అన్నారు. భవిష్యత్ లో జరిగే పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను శుక్రవారం ఆచంట మండలంలో ఉన్నత పాఠశాలలకు పూర్వ విద్యార్థుల సహకారంతో అందచేయడం జరిగింది. గత సంవత్సరం పదవ తరగతిలో మెరిట్ సాధించిన సుమారు నలభై మందికి ఆయా ఉన్నత పాఠశాలల్లో రిపబ్లిక్-డే సందర్భంగా అతిథుల చేతుల మీదుగా యాభై వేల రూపాయల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందించడం



జరిగింది. స్టడీ కిట్ తీసుకున్న విద్యార్థులు అందరూ వాటిని శ్రద్ధ గా చదివి, ఉన్నత స్థితికి చేరుకోవాలని వక్తలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అఛీవర్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు వినయ్ సాయి, నీలిమ, కావ్య, సోఫియా, మారేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ బి .ఎల్. ఓ. గా ప్రశంసా పత్రం అందుకుంటున్న గుండు ప్రసాద్...

ఉండి .జనవరి26. ప్రభాతవార్త. : పాముల పర్రు గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న గుండు వర ప్రసాద్ ను గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఉత్తమ బి ఎల్ వో గా ఎంపిక కాబడి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి చేతులమీదుగా ప్రశంసా పత్రము మెమొంటోను శుక్రవారం అందుకున్నారు. వరప్రసాద్ను సహచర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘ అధ్యక్ష కార్యదర్శులు చిన్నారావు, రాజు, దుస్సాలువ, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తాను చేసిన సేవలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఏ ఉద్యోగి కైనా తాను చేసిన సేవలే తనకు మంచి గుర్తింపు తీసుకొస్తాయని పేర్కొన్నారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు చిన్నారావు, రాజు మాట్లాడుతూ వరప్రసాద్ చేసే వృత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా ప్రజలకు సేవ చేయటం ప్రసాద్ కు వెన్నతో పెట్టిన విద్య అని గుర్తు చేశారు. విధి నిర్వహణలో ప్రసాదును ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రసాదు కు విధి నిర్వహణ పట్ల వృత్తిపట్ల ప్రజాసేవ పట్ల తనకున్న అంకు టి త దీక్ష ఉత్తమ బిఎల్వో గా నిలిపిందని ప్రశంసించారు.



# భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనం : కలెక్టర్ వెంకటేష్

## -ఏలూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త-ఏలూరు : భిన్నత్వంలో ఏకత్వం మన దేశం గొప్పతనమని ఆ స్పూర్తితో ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధి, దేశ శ్రేయస్సు కోసం కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జాతీయ 75వ గణతంత్ర వేడుకలు జాతీయ సమైఖ్యతను పెంపొందించేలా వైభవంగా జరిగాయి. ఉదయం 9 గంటలకు కలెక్టర్ వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. వేడుకలలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా జడ్జ్ సి.పురుషోత్తం కుమార్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్ తెలియజేస్తూ ప్రభుత్వ రైతు సంక్షేమం, విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో 500 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించుకున్నామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. నూజివీడులో మామిడి రైతుల సంక్షేమం కోసం 275 కోట్ల రూపాయలతో మామిడి పల్ప్ యూనిట్ మరియు ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రక్రియ జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా 98 వేల రైతు కుటుంబాలకు 197 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని, జిల్లాలో ఇఇంతవరకు 34 వేల 390 మంది కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలను అందించి, 134 కోట్ల రూపాయల రుణాలను అందించామన్నారు. వై.ఎస్. ఆర్. యంత్ర సేవల పథకం కింద 15 కోట్ల రూపాయల రాయితీతో 444 సిహెచ్ సి గ్రూపులకు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు. 437 కోట్ల రూపాయలతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 1841 వ్యవసాయ పంపు సెట్ల విద్యుద్దీకరణకు 59 కోట్ల రూపాయలు రాయితీ అందించామన్నారు. ఆయిల్ పామ్, కోకో సాగులో మన జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. బిందు, తుంపర సాగుకు ఇప్పటివరకు 3 వేల 544 మంది రైతులకు 26 కోట్ల రూపాయలు అందించామన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా 18 లక్షల 30 వేల పశువులకు నట్టల నివారణ మందులు, 34 లక్షల పశువులకు రోగ నిరోధక టీకాలు వేయడం జరిగిందన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో రోజులు 18 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 263 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 227 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు చేపట్టగా 72 కోట్ల రూపాయలతో 33 పనులు పూర్తి అయ్యాయన్నారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్. ఆరోగ్య కేంద్రాలకు 1064 భవనాలను 334 కోట్ల రోపాయలతో నిర్మిస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 456 కోట్ల రూపాయలతో 1784 పనులు చేపట్టామని, 4 లక్షల 7 వేల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. జిల్లాలోని 708 గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటించామన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ద్వారా 81 వేల 166 మంది నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాలు అందించామని 1299 ఎకరాల భూమిని సేకరించి 556 కోట్ల రూపాయలను భూసేకరణ ఖర్చు చేయడం జరిగిందన్నారు. 98 వేల 874 గృహాలను నిరుపేదలకు 1780 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ విలువతో మంజూరు చేశామని, వీలో 29 వేళా గృహాలు పూర్తి అయ్యాయని, మిగిలిన గృహాలు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయన్నారు. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పరిమితిని 5 లక్షల నుండి 25 లక్షల రూపాయలకు పెంచమని, జిల్లాలో 6 లక్షల 34 వేల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించి ఉచితంగా వైద్య సేవలందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటివద్దకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. జనవరి,1వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మఒడి పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా 73 వేల మంది తల్లుల ఖాతాలో 259 కోట్ల రూపాయలు జమ చేశామని, 878 పాఠశాలల్లో 130 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఒక కోటి 19 లక్షల పనిదినాలు కల్పించి 297 కోట్ల రూపాయలను వేతనాలుగా చెల్లించామన్నారు. వైఎస్ఆర్ పింఛన్ కనుక కింద జిల్లాలో ప్రతీ నెలా 2 లక్షల 73 వేల 647 మందికి 81 కోట్ల 74 లక్షల రూపాయలను పెన్షన్స్ గా అందిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు 1790 కోట్ల రూపాయలను బ్యాంకు లింకేజి రుణాలుగా మంజూరు చేశామన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 328 కోట్ల 44 లక్షల రూపాయలను సంఘాల పొదుపు ఖాతాలకు జమ చేశామన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల కింద 23 కోట్ల రూపాయలతో పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద 135 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. అటవీ హక్కుల చట్టం కింద ఇంతవరకు 2 వేల 686 మందికి వ్యక్తిగత ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టాలు, 366 మందికి డికెటి పట్టాలు, 168 మందికి సామజిక పట్టాలు అందించామన్నారు. సింగల్ విండో విధానంలో 273 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, 445 పరిశ్రమలు, సర్వీస్ యూనిట్లకు 31 కోట్ల రూపాయలతో వివిధ రాయితీలు మంజూరు చేశామన్నారు. జిల్లాలో 2 పారిశ్రామిక క్లస్టర్లు, ఇండస్ట్రియల్ పార్కులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుండి 37 కోట్ల రూపాయలతో 735 పనులను మంజూరు చేశామన్నారు. చెబుదాం- స్పందన కారక్రమంలో ఇంతవరకు 44 వేళా 946 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిలో 43 వేళా 970 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామ/వార్డ్ సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ, మొబైల్ కోర్ట్ జడ్జ పర్వీజ్, ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ భాస్కర్, ఎస్ఈబి జాయింట్ డైరెక్టర్ మరియు అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ ఎన్ ఎస్.కె. ఖాజావలి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్. సూర్యనారాయణ రాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఏ .నాగేశ్వరరావు, ఈడా చైర్మన్ బొద్దని శ్రీనివాస్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఆర్టిసి పిఆర్ఓ నరసింహం వ్యాఖ్యానం అందరినీ ఆకట్టుకుంది.

## ఐజి అశోక్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సిఐలుగా పదోన్నతి పొందిన ఎస్ఐలు

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు రేంజ్ లో సబ్ ఇన్ స్పెక్టర్లుగా పనిచేస్తూ సర్కిల్ ఇన్ స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన 10 మంది ఎస్ఐలు శుక్రవారం ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ ని రేంజ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి అశోక్ మాట్లాడుతూ సిఐలుగా పదోన్నతి పొందడం బాధ్యతను మరింత పెంచుతుందని, సిఐగా విధి నిర్వహణలో అంకిత భావంతో, నిబద్ధత మరియు నిజాయితీతో ప్రజలకు సుధీర్ఘమైన సేవలు అందించి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా పనిచేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్ లో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీసింగ్



సేవలను అందించి ప్రజల అభిమానాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు.

# గణతంత్ర వేడుకల్లో ఆర్డీవో అంబరీష్

నరసాపురం: ప్రభాతవార్త :ఆర్డీవో కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్డీవో అచ్యుత్ అంబారీష్ ... శుక్రవారం నరసాపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించి, మహాత్మ గాంధీ , చిత్రపటానికి ఆర్డీవో అచ్యుత అంబారిష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీసు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎందరో త్యాగాలను చేశారని, వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారుమూల పల్లెల సైతం నిరుపేదలందరకు అందించి నప్పుడే ,త్యాగ వీరులకు ఘన నివాళులు అర్పించిన వారతామని ఆర్డీవో అచ్యుతా అబారిష్ అన్నారు. విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలను పాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో నాగార్జున, గృహ నిర్మాణ శాఖ ఈ ఈ బీవీ రమణ, ఏఈ రవీంద్ర, ఐ ఓ ఎస్ బాబు, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి
## -ఆకట్టుకున్న డాగ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు
## -అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాళ్లు





భీమవరం జనవరి 26 ప్రభాతవార్త : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ శ్రీకాంత్ ఆధ్వర్యం లో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హెూం గార్డ్స్ దళాలు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా ప్రగతి పై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.యోగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సందేశమిస్తూ భారతదేశ గణతంత్రం దేశంగా ఆవిర్భవించి 75 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 1.24 లక్షల రైతులకు రూ.75.38 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం అందించడం జరిగిందన్నారు. పశుసంవర్ధక రక్షణకు సంబంధించి జిల్లాలో 379 రైతు భరోసా కేంద్రాలలో 176 పశు వైద్య సహాయకులను నియమించి గ్రామాల్లోని సుమారు 11 లక్షల 92 వేల పశువులకు పశుసంవర్ధక శాఖ ద్వారా చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా జిల్లాలో అమూల్ డైరీ ద్వారా 31 గ్రామాల్లో రోజుకి సుమారు 7,100 లీటర్ల పాల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ జిల్లాలో అత్యంత ప్రధానమైన ఆర్థిక వనరుగా ఉన్న మత్స్య రంగం అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యారంగంలో అనేక విద్యా సంస్కరణలు జరిగాయని అన్నారు. జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా జిల్లాలో 1 నుంచి 12 తరగతి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున ప్రోత్సాహక సహాయాన్ని అందజేయడం జరిగింది. మనబడి నాడు నేడు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జిల్లాలో రూ 214 కోట్లతో 727 పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు పూర్తి చేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో 2 ఏరియా ఆసుపత్రులు, 512 ఆరోగ్య ఉప కేంద్రాలు, 34 పీహెచ్సీలు, 398 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, 137 వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్స్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. గృహ నిర్మాణ శాఖ ద్వారా జిల్లాలో 72 వేల మంది అర్హులైన లబ్ధిదారుల కోసం రూ.544 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేశామన్నారు. వాటితోపాటు మరో 20784 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాలను అందజేశామని అన్నారు. ఖరీఫ్ 2023-24 పంట కాలములో ధాన్యం సేకరణలో భాగంగా 66,863 రైతుల వద్ద నుండి 4 లక్షల16 వేల, 718 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరిగింది. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :దేశ భక్తిని, జాతీయ భావాన్ని రగిల్చేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డాగ్ షో ఆకర్షణ గా ఉండి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకుంది. భారతి విద్యా భవన్ పాఠశాల పాలకొల్లు, బాలుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకు, తిరుమల విద్యా సంస్థ భీమవరం, ఆదిత్య విద్యా సంస్థ భీమవరం, ఏపీ ఆర్ ఎస్ డబ్ల్యూ ఎస్ ఎల్బీచర్ల పాఠశాల నర్సాపురం, పి ఎస్ ఎం బాలికల ఉన్నత పాఠశాల భీమవరం, ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాల భీమవరం నుండి విద్యార్థులు తమ దేశభక్తిని చాటుతూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల తణుకు విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఆదిత్య పాఠశాల భీమవరం తృతీయ బహుమతిని తీసుకున్నారు. కవాతు ప్రదర్శనలో: గురుకుల పాఠశాల ఆరుగొలను విద్యార్థులు స్కాట్లాండ్ బ్యాగ్ పైప్ బ్యాండ్, ఐసిడిఎస్ పాఠశాల భీమవరం విద్యార్థులు ప్రత్యేక అవార్డులను అందుకున్నారు. అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన : ..పలు శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకర్షనీయంగా ఉన్నాయి. డి ఆర్ డి ఎ ద్వారా అమలవుతున్న సంక్షేమ పదకాలను ప్రదర్శిస్తూ శకటం ప్రదర్శన జరిగింది. ప్రజలందరికి వైద్యం, తల్లీ బిడ్డ ఎక్స్ప్రెస్ ను ప్రదర్శిస్తూ వైద్య ఆరోగ్య శాఖ, జలజీవన్ మిషన్ , ఇంటింటికీ కులాయితో గ్రామీణ నీటి సరఫరా, జగనన్న కాలనీలతో హౌసింగ్ శాఖలు తమ శకటాలను ప్రదర్శించాయి. ఫైర్, పోలీస్ శాఖలు తమ శకటాలను ప్రదర్శించాయి. మౌలిక వసతుల కల్పన, రీ సర్వే అంశాలతో రెవిన్యూ శాఖ వారు , డిజిటల్ తరగతులు, బై జూస్, నాడు నేడు కాన్సెప్ట్ తో విద్యా శాఖలు తమ శకటాలను ప్రదర్శించాయి. ప్రత్యేక స్టాల్స్ ప్రదర్శన :.. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, అగ్నిమాపక శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాలు వెనుకబడిన తరగతుల సేవా సంస్థ, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, లీడ్ బ్యాంక్ సంస్థ, ప్రథమ చికిత్స కేంద్రం మొత్తం 12 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ప్రజలను భాగ ఆకట్టుకున్నాయి. ఈ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ తిలకించి ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్, బేటీ బచావో బేటీ పడవో మరియు మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాలను మన జిల్లాలో దిగ్విజయంగా నిర్వహించి, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న, జిల్లా జాయింట్ కలెక్టరు, జిల్లా అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో జిల్లా, రాష్ట్ర, దేశ ప్రగతికి ప్రజలందరం పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.



సీతారాంపురం స్వర్ణాంధ్ర కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు.



నరసాపురం మహిళా కళాశాలలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న కార్యదర్శి నూలి శ్రీనివాస్.




నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ వెంకటరమణ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు.

# సైరా... పద్మ విభూషణుడా..

## మెగాస్టార్కు అభినందనలు వెల్లువ

నరసాపురం ప్రభాతవార్త : భారత చలనచిత్ర సీమలో తనదైన ప్రత్యేక స్థానాన్ని స్వయంకృషి తో సాధించుకున్న మెగాస్టార్ చిరంజీవి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పురస్కారం పద్మ విభూషణ్ ప్రకటంచడాన్ని హర్షిస్తూ ఈ రోజు నరసాపురం అంబేద్కర్ సెంటర్లో మెగా అభిమానులు బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరో అత్యున్నత పురస్కారం



భారతరత్న కూడా వరించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పులపర్తి సుబ్బారావు, గుగ్గిలపు శివరామకృష్ణ, చేన్నంశెట్టి నాగు, మేడిది ప్రభాకర్, దివి సత్యన్, బల్ల సత్తిబాబు, పోలిశెట్టి సత్తిబాబు, పోలిశెట్టి సాంబ, పిల్లా శ్రీవారి, ఉలిశెట్టి ములస్వామి, కర్నేని లక్ష్మీనారాయణ, అడ్డాల బాబి తదితరులు పాల్గొన్నారు.


# వైకాపాలోకి చేరికలు



పాలకొల్లు (పోడూరు), జనవరి-26, ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణం 11వార్డ్ లో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ సేవా సమితి ఆధ్వర్యంలో వైకాపాలోకి 20 మంది సభ్యులు వైకాపా పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరిన వారందరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లోవైకాపా విజయానికి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ, ఉండ్రాజవరపు రవి, సేలం సత్య కిషోర్, సేలం నాగలక్ష్మి, బండేలా సత్తిబాబు, నాగమణి, కాసపూడి మహేష్, కసపూడి కృష్ణవేణి అమలాపురంపు హేమ, తానేటి బాలకృష్ణ, తానేటి జయశ్రీ, డొల్ల బేబి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ నమ్మి మోసపోయాం

పోడూరు, జనవరి-26, ప్రభాతవార్త: జగన్ మాటలు నమ్మి పూర్తిగా మోసపోయామని దళితులంతా వాపోతున్నారని టిడిపి, జనసేన ఎస్సీ నాయకులు తెలిపారు. పోడూరు మండలం అప్పన్న చెరువు గ్రామంలోని దళితపేటలో శుక్రవారం జరిగిన వైసీపీ ప్రభుత్వంలో "దగా పడిన దళిత జాతి" కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ఆయా పార్టల నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దళితులకు అమలు జరిగే 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడం అన్యాయమన్నారు. దళితులపై ప్రేమ ఉంటే వెంటనే ఆ పథకాలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో దళిత ఓట్లు ద్వారా జగన్



అధికారం నుంచి దించి తగిన బుద్ధి చెప్తారని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటి రాంబాబు, మాత రత్నం రాజు, ఎల్లమెల్లి వెంకటరావు, గుమ్మాపు జగజ్జీవన రావు, వాస్క జాన్సన్, పినికే రవి, జనసేన నాయకులూ పీతాని వెంకట, మానేపల్లి శ్రీధర్. యర్రంశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.



ధర్మాజీగూడెం శ్రీవిద్య హైస్కూల్లో 75వ ధనం తంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి..లింగపాలెం మండలం ధర్మాజీగూడెం శ్రీవిద్య కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో శ్రీ విద్య హై స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రత్నాకర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు . లింగపాలెం ప్రభాతవార్త

# రెండోరోజు చెలరేగిన రోహిత్‌సేన

## ఆటముగిసే సమయానికి 421/7

## 175 పరుగుల ఆధిక్యంలో భారత్




**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లండ్‌తోజరుగుతున్న తొలిటెస్టులో భారత్ పట్టుబిగించింది. రెండోరోజు ఆటపూర్తయ్యేసరికే ఏడు వికెట్ల నష్టానికి 421 పరుగులుచేసిన భారత్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తంగా తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటింగ్‌చేయగా అందులో అశ్విన్‌మినహా మిగతా వారంతా రెండంకెల స్కోరుచేసారు. ముగ్గురు బ్యాటర్లు 80కిపైగా రన్స్‌చేసారు. భారత పిచ్‌లపై సత్తాచాటే లక్ష్యంతో ఏకంగా ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లను బరిలోకి దించిన ఇంగ్లీష్‌జట్టు రెండోరోజు పూర్తిగా తేలిపోయింది. పార్ట్‌టైమ్ స్పినర్ జోరూట్ ఆజట్టుకు ప్రధాన బౌలర్‌గా మారాడు. యశస్విజైస్వాల్, శ్రీకర్‌భరత్‌ను ఔట్‌చేసాడు. మిగిలిన బౌలర్లు వికెట్లకోసం తీవ్రంగాశ్రమించారు. తామ్ హార్లీ 25 ఓవర్లలో 131 పరుగులు సమర్పించుకున్నాడు. రెహాన్ అహ్మద్ 23 ఓవర్లలో 105 పరుగులు ఇచ్చాడు. ఓవర్‌నైట్ స్కోరు 119/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది.

వన్డే తరహాలో బ్యాటింగ్‌చేస్తున్న యశస్విజైస్వాల్ 80 పరుగులుచేసాడు. మరొక నాలుగు పరుగులు మాత్రమే జోడించి రూట్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు వెళ్లాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపూ గిల్ పేలవమైన ఫామ్ కొనసాగించాడు. 66 బంతుల్లో 23పరుగులుచేసి ఔట్ అయ్యాడు. తర్వాత రాహుల్,శ్రేయస్ అయ్యర్, ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. అయితే లంచ్‌నుంచి వచ్చిన కాసేపటికే భారత్‌కు మరోషాక్ తగిలింది. భారీషాట్‌కు యత్నించి అయ్యర్ 35 పరుగులకు ఔట్ అయ్యాడు. తర్వాత రవీంద్ర జడేజా వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరు బోర్డు పరుగులు పెట్టించాడు. టీబ్రేక్‌కంటే ముందే భారత్ ఇంగ్లండ్ స్కోరును దాటేసి ఆధిక్యంలోకి వచ్చింది. టీబ్రేక్‌కు ముందు రాహుల్ 86 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. భారత్ 309/5 తో నిలిచింది.

ఈస్థితిలో జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసిన రవీంద్రజడేజా శ్రీకర్‌భరత్ 41తో కలిసి ఆధిక్యం మరింత పెంచాడు. ఈక్రమంలోనే జడ్డూభయ్యా అర్థశతకం చేసాడు. స్వల్ప వ్యవధిలోనే భరత్, అశ్విన్ రనౌట్ కావడంతో భారత్ ఒకదశలో ఏడు వికెట్లనష్టానికి 358 పరుగులుచేసింది. ఇక జడేజాకు తోడయిన అక్షర్‌పటేల్ ఇంగ్లీష్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఇద్దరూ8వ వికెట్‌కు అజేయంగా 63 పరకుగులుజోడించారు.

దీనితో భారత్ రెండోరోజు ఆటముగిసేసమయానికి 421/7తో నిలిచింది. క్రీజులో రవీంద్రజడేజా 81, అక్షర్ పటేల్35 పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం భారత్‌జట్టు 175 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్ హార్లీ రెండు, జోరూట్ రెండు, జాక్‌లీచ్‌ఒకటి, రెహాన్ అహ్మద్ ఒకటి వికెట్లుతీసారు.

## షోయబ్ మాలిక్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు!




**కరాచి:** పాకిస్థాన్‌మాజీ క్రికెటర్ షోయబ్‌మాలిక్ వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలతో బంగ్లాదేశ్ ప్రీమియర్‌లీగ్ కాంట్రాక్టును నష్టపోయాడు. షోయబ్‌మాలిక్‌తో ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నట్లు ఫ్రాంచైజీ ఫార్చ్యూన్ బరిషల్‌ప్రకటించింది. బంగ్లా లీగ్‌లో బరిషల్ ఫ్రాంచైజీ తరపున మాలిక్‌ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఖుల్నా రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షోయబ్ మాలిక్ ఆటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. స్పిన్ బౌలింగ్‌లో ఆతడు ఒకే ఓవర్‌లో మూడు నోబాల్స్‌వేశాడు. దీనితో ఆతడు మ్యాచ్‌ఫిక్సింగ్‌తో ఇలాచేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. సాధారణంగా స్పిన్నర్లు నోబాల్స్ వేయడం చాలా అరుదుగా ఉంటుంది. కానీ ఒకే ఓవర్‌లోమూడు నోబాల్స్ వేయడం బంగ్లా ప్రీమియర్‌లీగ్‌లో కలకలం సృష్టించింది. నోబాల్స్ వివాదం నడుస్తున్న సమయంలో షోయబ్‌మాలిక్‌మెల్లగా జారుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటించి దుబాయ్‌కు వెళ్లిపోయాడని చెపుతున్నారు. మరోవైపు ఫార్చ్యూన్ ఆతడి కాంట్రాక్టును రద్దుచేసింది. షోయబ్ మాలిక్ ఆటపరంగానే కాకుండా వ్యక్తిగత నిర్ణయాలతోనూ విమర్శల పాలయ్యాడు. ఇటీవల మాలిక్ మూడో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సానియా మీర్జాను 2010లో ప్రేమించి పెళ్లిచేసుకున్న షోయబ్‌కు అప్పటికే రెండో వివాహం. తొలిభార్య ఆయేషా సిద్ధికితో విడాకుల తర్వాత సానియాను పెళ్లిచేసుకున్నాడు. ఇపుడు మళ్లీ పాక్‌ప్రముఖనటి సనాజావేద్‌ను మాలిక్ పెళ్లిచేసుకున్నాడు. ఆమెకు సైతం ఇది రెండో వివాహం కావడం గమనార్హం.




## వెస్టిండీస్ వుమన్ క్రికెటర్లకు ఫీజులు పెంపు!

**పోర్ట్ ఆఫ్ ప్రిన్స్:** వెస్టిండీస్‌క్రికెట్‌లో కొత్తశకం మొదలయింది. ఇకపై మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్‌ఫీజు చెరల్లిస్తారు. శుక్రవారం వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు, వెస్టిండీస్‌ప్లేయర్లఅసోసియేషన్ చరిత్రాత్మక ఒపనపందంచేసుకున్నాయి. రానున్న నాలుగేళ్లలో ఇరువురికీ సమానంగా సొమ్ములు చెల్లించేందుకు వెస్టిండీస్ బోర్డు సిద్ధమైంది. 2023 అక్టోబరు ఒకటినుంచి 2027 సెప్టెంబరు 30వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. జాతీయ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే మహిళా క్రికెటర్లకు ఇకపై సమాన ఫీజు చెల్లిస్తాం. కెప్టెన్లకు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. అంతర్జాతీయ వేదికలపై గెలిచిన ప్రైజ్‌మనీ, ప్రాంతీయ టోర్నీల్లో వచ్చిన నగదు బహుమతికి కూడా ఈ నియమం వర్తిస్తుంది. విండీస్ క్రికెట్‌లో ఇది చరిత్రాత్మకరోజు అని క్రికెట్‌పురోగతి దిశగా కీలకమైన అడుగు వేసామని, ఇకపై పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ఒకే ఫీజు అమలుచేస్తామని, విండీస్‌బోర్డు అధ్యక్షుడు కిశోర్ షాల్లో అన్నాడు. భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌బోర్డులు ఈక్వల్ పే రూల్‌ను అమలుచేస్తున్నాయి.



## సెమీస్‌లో జకోవిచ్‌కు షాక్

### ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ గెలుపు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరోసంచలనం నమోదయింది. ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు ఊహించని షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో డిఫెండింగ్ ఛాంపియన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. మెల్‌బోర్న్ పార్కులో జరిగిన హోరాహోరీపోరులో ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ చేతిలో ఓటమి చెందాడు. 6-1, 6-2, 6-7 స్కోరుతో సిన్నర్ గెలుపొందాడు. దాంతో ఈగ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెర్బియా స్టార్ జైత్రయాత్రకు బ్రేక్‌పడింది. సిన్నర్ దెబ్బతో 2195 రోజుల తర్వాత జకో తొలి ఓటమి ఎదుర్కొన్నాడు. పదిసార్లు ఛాంపియన్ అయిన జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓ పెన్ ఆటగాడిగా 22 ఏళ్ల సిన్నర్ చరిత్ర సృష్టించాడు. రెండో సెమీఫైనల్ డానిల్ మెద్వెవేద్ అలెగ్జాండర్ జ్వెరేవ్‌లు తలపడతారు. ఈ మ్యాచ్ విజేతతో సిన్నర్ టైటిల్‌పోరులో తలపడతాడు. దాంతో ఈసారి కొత్త ఛాంపియన్‌ట్రోఫీ తీసుకోవడం ఖాయమయిపోయింది. ప్రతిష్టాత్మక డేవిస్‌కప్ టోర్నీలో కూడా సిన్నర్ జకోవిచ్‌కు ముచ్చెమటలు పట్టించాడు. అప్పుడుకూడా సెమీస్‌లోనే నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌ను ఈస్టార్‌ప్లేయర్ ఓడించాడు. తద్వారా ఐటిపి ఫైనల్స్‌లో జకోచేతిలో ఎదురయిన ఓటమికి సిన్నర్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఇటలీని విజేతగా నిలిపాడు. దాంతో నలభై ఏండ్ల తర్వాత ఇటలీ డేవిస్‌కప్ ఛాంపియన్‌గా అవతరించింది.

## సంతోషంతో కెవిన్ సింక్లెయిర్ గాల్లో పల్టీలు!



**బ్రిస్బేన్:** అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం మ్యాచ్ అంటే ఎవరికైనా స్పెషల్. బ్యాటర్ అయినా, బౌలర్ అయినా అందరికి మంచి ఉత్తేజం ఇస్తుంది. అర్ధసెంచరీ కొడితే హిటు. బౌలర్ అయితే వికెట్‌పడితే పట్టలేనంత సంతోషంతో ఉంటాడు. వెస్టిండీస్ బౌలర్లు అయితే తమదయిన స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకుంటారు. తాజాగా కరీబియన్ యువ స్పిన్నర్ కెవిన్ సింక్లెయిర్ అచ్చం అదేచేసాడు. ఉస్మాన్ ఖవాజాను టెస్టుల్లో తొలివికెట్‌గా ఔట్‌చేసాడు. సంతోషంతో గాల్లో రెండు పల్టీలు కొటి సంబరాలుచేసుకున్నాడు. అర్ధసెంచరీతో జోరుమీదున్న ఖవాజా 75 పరుగులవదనద కెవిన్ బౌలింగ్‌లో స్లిప్‌లో అలిక్ అథనాజే చేతికి చిక్కాడు. ఆక్షణం కెవిన్ గాల్లో తేలిపోయాడు.మైదానంలో పల్టీలు కొడుతూ సెలబ్రేట్‌చేసుకోవడం కెమేరాలో రికార్డయింది. ఆసీస్ గడ్డపై జరుగుతున్న తొలి టెస్టులో చిత్తుగా ఓడిన వెస్టిండీస్ రెండో టెస్టులో పోరాటంచేస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ ఓపెనర్లు క్రెగ్ బ్రాత్‌వైట్, నరైన్‌చందర్‌పాల్‌లు ఆచితూచి ఆడుతున్నారు. ఒకరు మూడు మరొకరు నాలుగుపరుగులేచేసారు. ప్రస్తుతం విండీస్ 35 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆధిక్యానికి మరో 22 పరుగులమొందే తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. రెండోరోజు మూడో సెషన్‌లో 289 పరుగులవదనద నాథన్ లియాన్ తొమ్మిదవ ఇకెట్‌గా వెనుదిరగ్గానే ఆతడు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేస్తున్నట్లు తెలిపాడు. ఇంకా 14 ఓవర్ల ఆట ఉన్నందున రెండుమూడు వికెట్లుతీసి విండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని కమిన్స్ ఆలోచన. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 311 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

## పన్నుపరిమితి ఐదు లక్షలకు పెంచాలన్న డిమాండ్

### కొత్తబడ్జెట్‌లో నిర్మలమ్మ తాయిలాలపై ఆశలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2024-25ను సమర్పించనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఈ సారి మధ్యంతర బడ్జెట్‌పై ఆచితూచి వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించడంతో పాటు పన్ను ప్రయోజనాల రూపంలో కొంత ఉపశమనాన్ని ప్రకటించాలని ప్రజలు భావిస్తున్నారు. ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణాన్ని ఎలా నియంత్రిస్తారు అనే దానిపై అందరి దృష్టి ఉంది. ఈ సారి బడ్జెట్‌లో వీటిపై నిర్ణయాలు తీసుకుంటే సామాన్యులకు మేలు జరుగుతుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు అవేంటో చూద్దాం. ప్రస్తుత పన్ను శ్లాబ్‌లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు రూ.3 లక్షల ప్రాథమిక మినహాయింపు పరిమితి ఉంది. దీని అర్థం ఈ పరిమితి కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవలసిన అవసరం లేదు. రాబోయే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని కేంద్రం రూ.5 లక్షలకు పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేలనుంచి రూ.లక్ష వరకు రెట్టింపు చేయాలని పన్ను చెల్లింపుదారులు భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగుతున్న జీవన వ్యయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కోసం ప్రామాణిక మినహాయింపు పరిమితిని రెట్టింపు చేయాలని వాదన కూడా ఉంది. భారత్ తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని 50.7 బేసిస్ పాయింట్ల మేర అంటే దాదాపు రూ.9.07 లక్షల కోట్లు తగ్గించుకోవచ్చని అంచనా. కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యయాన్ని కొనసాగిస్తూ సంక్షేమ వ్యయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఉపాధి, గృహనిర్మాణంపై దృష్టిపెట్టే అవకాశం ఉన్నట్లు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అయితే ఈ సారి మధ్యంతర బడ్జెట్ కావడంతో ఈ మేరకు నిర్ణయాలపై కొంత సందిగ్ధం ఏర్పడనుందని కొందరు చెబుతున్నారు.




## 40శాతం వాటా సాధించిన బైజూస్ రంజన్..

**ముంబై, జనవరి 26:** బైజూస్‌కు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో పాటు చట్టపరమైన చర్యలు కంపెనీ విలువను అమాంతం పాతాళానికి తీసుకొచ్చాయి. కరోనా కాలంలో స్కూళ్ల మూతపడడం పెద్ద వ్యాపార అవకాశాన్ని కల్పించడంతో కంపెనీ విపరీతంగా కొత్త కొనుగోళ్లకు దిగింది. విదేశాలకు కూడా విస్తరించిన వేళ కంపెనీ లాభదాయకతను అందుకోవడంలో మాత్రం వెనక పడింది. దీంతో వేల సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించిన విషయంవిదితమే. కొన్ని నెలల కిందట ఉద్యోగుల వేతనాలు చెల్లించేందుకు వ్యవస్థాపకుడు ఏకంగా తన సొంత ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టాల్సిన పరిస్థితికి కంపెనీ దిగజారింది. కంపెనీ వ్యాపారాన్ని నడిపించేందుకు అవసరమైన ఫండ్స్ లభించకపోవడంతో బైజూస్ అల్లాడిపోతోంది. ఈ వారం కంపెనీ తన 2022 ఆర్థిక ఫలితాలను అత్యంత జాప్యం తర్వాత ప్రకటించింది. వేగంగా విస్తరించాలని, మార్కెట్ విలువను పెంచుకోవాలని చేసిన అడ్వర్టైజింగ్, ప్రమోషన్ ఖర్చులు కంపెనీ వద్ద ఉన్న నగదు నిల్వలను వేగంగా కరిగించేశాయి. ఇలాంటి క్రమంలోనే మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్‌గ్రూప్ చైర్మన్ రంజన్‌భాయ్ రంగంలోకి దిగారు. వివాదంలో ఉన్న యుఎస్ ఆధారిత డేవిడ్‌సన్ కెంప్‌నర్ కేపిటల్ మేనేజ్‌మెంట్ ఆకాష్ ఎడ్యుకేషన్‌లో కలిగి ఉన్న నాన్-పెర్ఫార్మింగ్ బాండ్‌లను కొనుగోలు చేయడానికి బైజూస్ 2023లో దాదాపు రూ.1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. ఈ పెట్టుబడి ద్వారా ఆకాష్ షేర్లలో రంజన్ భాయ్ 40 శాతం వాటాను పొందారు. ప్రస్తు తం బైజూస్ క్యాష్ కౌ అయిన్ ఆకాష్ కంపెనీలో కీలక వాటాదారుగా మారడం మణిపాల్ సంస్థకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. వాస్తవానికి 2021లో ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌ని బైజూస్‌కు చెందిన బైజు రవీంద్రన్ 950మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పుడు రంజన్ భాయ్‌తో 750 మిలియన్ డాలర్ల విలువ అంచనా విలువతో షేర్ల మార్పిడి జరిపారు. ప్రస్తుతం రంజన్‌భాయ్ ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో 40శాతం వాటాతో అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉన్నారు.




## వంటనూనె ధరలు తగ్గింపు దిశగా కేంద్రం..

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం తర్వాత పెరిగిన వంటనూనె ధరలు ఇప్పటికీ అధికంగానే కొనసాగుతున్నాయి. దేశ ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా కుక్కింగ్ ఆయిల్స్ రేట్ల తగ్గుదలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని భారత ప్రభుత్వం వంట నూనె తయారీ సంస్థలను ఆదేశించింది. అయితే ఇది వెంటనే సాధ్యం కాదని వంట నూనెల కంపెనీలు ప్రభుత్వానికి వెల్లడించినట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. ఆవాల పంట కోతలు ప్రారంభమయ్యే మార్చి వరకు చిల్లర ధరల తగ్గింపు సాధ్యం కాదని పరిశ్రమల నిర్వాహ కులు పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యధికంగా వెజిటబుల్ ఆయిల్స్ దిగుమతి చేసుకునే దేశం భారత్ కావడం విశేషం. శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని గతేడాది జూన్‌లో 17.5శాతం నుంచి 12.5శాతానికి తగ్గించారు. ఇండియా ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటుంది. అర్జెంటీనా నుంచి సోయాబీన్‌తో సహా తక్కువమొత్తంలో క్రూడ్ సాఫ్ట్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది. అలాగే దేశం ఉక్రెయిన్, రష్యా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. సోయాబీన్, సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి నూనెలపై ఎంఆర్‌పిని అంతర్జాతీయంగా ధరలు తగ్గినంతగా తగ్గించలేదని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# వాణిజ్యం

## విద్యుత్ వాహన రంగంపైనే చైనా కంపెనీల ఫోకస్: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 26:** అంతర్జాతీయ వాణిజ్యంపై నియంత్రణలు లేకపోతే, చైనా వాహన తయారీ సంస్థలు ఇతర దేశాల వ్యాపారాన్ని పూర్తిగా కొల్లగొడతాయని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. పరోక్షంగా విద్యుత్ వాహన రంగంలో బివైడి వంటిచైనా సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు బివైడి ప్రణాళికలు రచిస్తున్న తరుణంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. టెస్లాతో పోలిస్తే బివైడి తక్కువ ధరకే విద్యుత్ కార్లను తీసుకొస్తోంది. గత త్రైమాసికంలో టెస్లాను అధిగమించి అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించిన సంస్థగా నిలిచింది. పోటీని తట్టుకునేందుకు టెస్లా భారీస్థాయిలో ధరల్ని తగ్గించినప్పటికీ, అగ్రస్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. చైనా కార్ల కంపెనీలు ఆ దేశం వెలుపల మంచి విజయాన్ని అందుకుంటాయని అనలిస్ట్‌లతో జరిగిన సమావేశంలో మస్క్ అన్నారు. అంతర్జాతీయంగా వాణిజ్య నియంత్రణలు లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఇతర కంపెనీల వ్యాపారాన్ని అవి పూర్తిగా కొల్లగొడతాయని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు ఇప్పటికీ తమకు ఎలాంటి అవకాశాలు కనిపించడం లేదని మస్క్ అన్నారు. తమ సూపర్‌ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఇతర కంపెనీలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీని సైతం ఆఫర్ చేయడానికి సుముఖంగా ఉన్నామన్నారు. తమకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర సాంకేతికతల లైసెన్స్ ఇవ్వడానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్వచ్ఛ ఇంధన విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. టెస్లా కార్లకు చైనాలో క్రమంలో గిరాకీ క్షీణిస్తోంది. నాయకులు, అధికారులు ఈ కార్లను వాడడంపై ప్రభుత్వం ఆంక్షలు విధించడమే అందుకు కారణం. ఫలితంగా టెస్లా పలు దఫాల్లో ధరల్ని గణనీయంగా తగ్గించింది. అయినప్పటికీ బివైడి నుంచి ఎదురవుతున్న పోటీని మాత్రం అధిగమించలేకపోయింది. ఐరోపా దేశాల్లోనూ ధరల్ని కుదించాల్సి వచ్చింది.




## లక్ష అమ్మకాలు దాటిన 'మారుతి ఫ్రాక్స్'

**ముంబై, జనవరి 26:** దేశీయ దిగ్గజ ఆటోమొబైల్ తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా తన ఫ్రాంక్స్ మోడల్ అమ్మకాలలో కీలక మైలు రాయికి చేరుకుంది. ఫ్రాంక్‌మోడల్ విడుదల చేసిన 10 నెలల కాలంలో రికార్డు స్థాయిలో దాదాపు ఒక లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను నమోదు చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఈ మోడల్‌ను కంపెనీ ఏప్రిల్ 24, 2023న ఇండియా మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం 10నెలల్లో లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను జరిపి ఇండస్ట్రీ రికార్డుగా నిలిచిందని అధికారులు తెలిపారు. సెమీ కండక్టర్ కొరత ఉన్నప్పటికీ కూడా కస్టమర్లకు సమయానికి డెలివరీ చేశామని, ఈ మోడల్ కస్టమర్లలో ఎక్కువగా 35యేళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారని కంపెనీ తెలిపింది. ఫ్రాంక్ ప్రస్తుతం ఎస్‌యువి మార్కెట్లో 12శాతం వాటాను కలిగిఉంది. ప్రారంభంలో మార్కెట్ వాటా 17 ఉండగా, ఇది 30 శాతానికి చేరుకుంది. ఇప్పటి వరకు కంపెనీ దాదాపు 9వేల యూనిట్ల ఫ్రాంక్ మోడళ్లను లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ మార్కెట్లకు ఎగుమతి చేసింది. అలాగే బాలెనో మోడల్‌అమ్మకాలు కూడా ఐదు శాతానికిపైగా పెరిగాయని అధికారులు పేర్కొన్నారు.




## అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలకు యేడాది

**ముంబై, జనవరి 26:** అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి యేడాది గడిచింది. దేశ స్టాక్ మార్కెట్‌లో తీవ్ర కుదుపునకు కారణమైన ఈ ఉదంతంతో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు భారీ పతనాన్ని చవిచూశాయి. పదింటిలో ఇప్పటికీ ఏడు సంస్థల షేర్లు మునుపటితో పోలిస్తే దిగువనే ట్రేడవుతున్నాయి. స్టాక్ ఎక్చేంజీల డేటా ప్రకారం, హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ముందు రూ.19.23 లక్షలకోట్ల వద్ద అదానీ గ్రూప్ మార్కెట్ విలువ రికార్డు గరిష్టానికి చేరింది. 2024 జనవరి 24న స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ విలువ రూ.14.52 లక్షల కోట్లుగా ఉంది. అంటే గరిష్టం నుంచి ఇంకా 24 శాతం పుంజుకోవాల్సి ఉంది. అదానీ గ్రూప్‌లోని మొత్తం పది నమోదిత సంస్థల్లో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ షేర్ల ధరలు మాత్రమే మునుపటి స్థాయికి చేరాయి. గత యేడాది వ్యవధిలో అదానీ పవర్ 89శాతం, అదానీ పోర్ట్స్ 47శాతం, అంబుజా సిమెంట్స్ షేర్లు 5శాతం రాణించాయి. మిగిలిన కంపెనీల షేర్లన్నీ ఇంకా దిగువ స్థాయిల్లోనే ట్రేడవుతున్నాయి. 2024 జనవరి 24 ముగింపు ధరలను పరిగణనలోకి తీసుకుంటే అదానీ టోటల్ గ్యాస్ షేర్లు 74శాతం, అదానీ విల్మర్ 38శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 15శాతంచ అదానీ గ్రీన్ ఎనర్జీ 14శాతం, ఎన్‌డిటివి 6శాతం, ఎసిసి 4శాతం మేర పుంజుకోవాల్సి ఉంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబి దర్యాప్తు, ఆరోపణలపై ఇతర సంస్థల విచారణ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల వంటి పరిణామాలూ షేర్లు కనిష్టాల నుంచి పుంజుకోవడానికి దోహదం చేశాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలు గత యేడది వ్యవధిలో తమని మరింత దృఢంగా మార్చాయని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఈ అనుభవం తమకు విలువైన పాఠాలు నేర్పిందని తాజాగా ఒక నివేదిక పేర్కొన్నారు. సాధారణంగా షార్ట్ సెల్లర్ల ఆరోపణలు కేవలం ఫైనాన్షియల్ మార్కెట్లకు మాత్రమే పరిమితమవుతాయన్నారు. కానీ అదానీ గ్రూపుపై వచ్చినవి మాత్రం రాజకీయ రంగు కూడా పులుముకున్నాయని ఆరోపించారు. నిరాధార ఆరోపణల వల్ల వేలాదిమంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోవడం తనను తీవ్రంగా బాధించిందని గౌతమ్ అదానీ అన్నారు. తమపై ఆరోపణలు గుప్పించిన వారి ప్రణాళికలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదన్నారు. లేదంటే దేశంలో చాలా కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులపై పెను ప్రభావం ఉండేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు తమకు కొత్త కాదని, ఇకపై ఆగుతాయన్న భ్రమలోనూ లేమని చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.